
# ఘనంగా శ్రీ సీతారాముల మాస కల్యాణం



2లో...

ప్రభాతవార్త, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లో గల శ్రీ వేదాంత భజన మందిరం నందు శ్రీ సీతారామచంద్ర స్వామివారి పుట్టిన నక్షత్రం పునర్వసు సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, మాస కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 7, జులై 2024 16 పేజీలు




# దరఖాస్తుదారుల నిరీక్షణ

ప్రభాతవార్త, సూర్యాపేట: నాలుగైదు దశాబ్దాల క్రితం వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాల అభిప్రాయాలు తెల్ల కాగితాలపై జరిగేవి. రాసుకున్న కాగితాలకు కట్టుబడి ఉండేవారు. ఆ తర్వాత స్టాంప్ పేర్లపై క్రయవిక్రమయాలు ద్రసాలు రాసుకునేవారు. రాసుకున్న కాగితాలకు ఎంతో విలువ ఉండేది. ఒకరు భూమిపైకి మరొకరు వెళ్లేవారు కాదు. రాసుకున్న కాగితాల ప్రకారం ఎవరు భూమిని వారు సాగు చేసుకునేవారు. రోజురోజుకు కాలానుగుణంగా భూముల ధరలు విపరీతంగా పెరిగాయి.

- మూడేళ్లుగా ఎదురుచూపులు
- పలు దరఖాస్తుల తిరస్కరణ
- 50 శాతం సాదా బైనమాల దరఖాస్తుల పరిష్కారం

2లో..

# బాలెంల ఘటనపై విచారణకు ఆదేశం

## మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి




ప్రభాతవార్త, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా బాలెంల ఎస్సీ మహిళా గురుకుల కళాశాల విద్యార్థినిల ఆందోళన, కళాశాల ప్రిన్సిపాల్ గదిలో బీరు సీసాలు లభ్యమైన ఘటనపై రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని కలెక్టర్‌ను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు పూర్తిస్థాయి విచారణ కమిటీ అధికారిగా అదనపు కలెక్టర్ బీఎస్‌లత, కమిటీ సభ్యులు, డిప్యూటీ సీఈఓ శిరిష, సూర్యాపేట ఆర్డీవో వేణుమాదవ్, ఎస్సీ అభివృద్ధి అధికారి లతను నియమిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై విచారణ చేసి నివేదిక అందించాలని పేర్కొన్నారు.

# పల్లెల్లో మహిళకు మీసేవ కేంద్రాలు

- ఆపరేటర్లుగా ఇంటర్ చదివిన సభ్యురాళ్ల ఎంపిక
- మహిళా శక్తి పేరుతో అతివలకే కేటాయింపు
- ప్రభుత్వ భవనాల్లోనే ఏర్పాటు
- ఒక్కో కేంద్రానికి రూ. 2.50 లక్షల శ్రీనిధి రుణం

నల్లగొండ అర్బన్ ప్రభాత వార్త : మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి ఇప్పటికే కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా బ్యాంకు లింకేజి, శ్రీనిధిరుణాలు తీసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారు. ప్రభుత్వం మరోఅడుగు ముందుకేసి స్వయం సహాయక సంఘాల సభ్యులతో మహిళా శక్తి మీసేవ కేంద్రాల ఏర్పాటు చేయిస్తుంది.

2లో...

మీ సేవ
సులభంగా, వేగంగా

# ఘనంగా శ్రీ సీతారాముల మాస కళ్యాణం

మొదటి పేజి తరువాయి..



మందిర ప్రధానార్చకులు ధరూరి సింగరాచార్యులు, దరూరి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన సింహాసనంపై పునర్వసు మాస కల్యాణ మహోత్సవమును కన్నుల పండుగగా శాస్త్రోతముగా కళ్యాణ తంతును నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవములో పెద్ద ఎత్తున దంపతులు, భక్తులు పాల్గొని వేడుకలను తిలకించారు. అమ్మ వారికి స్వామివార్లకు తలంబ్రాలు పోశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు తదియ ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మందిరం కార్యదర్శి నకిరకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు సోమ సుమన్, సోమధనుంజయ్, సోమ రవి, ఒరుగంటి శేఖర్, కొత్త వెంకన్న, నాగేశ్వరరావు, శీల శంకర్, కొత్తూరు రాజు, కొత్తూరు స్వాతి, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దరఖాస్తుదారుల నిరీక్షణ

మొదటి పేజి తరువాయి..

రోజురోజుకు కాలానుగుణంగా భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. రెవెన్యూ శాఖలో కూడా నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. కొత్త పద్ధతులను అవలంబించారు. రాసుకున్న సాదా బై నామాలకు విలువ లేకుండా పోయింది. ఆర్ ఓ ఆర్‌లు చేయించుకోవడం, భూములను రిజిస్ట్రేషన్ చేయించడం, ధరణి పోర్టల్ మరింత అందుబాటులోకి రావడంతో సాదా బై నామాలు మూలన పడ్డాయి. విలువ లేకపోవడంతో ఎంతోమంది కాగితాలపై క్రయవిక్రయాలు చేసుకున్నవారు నష్టపోయారు. సాదా బై నామాల కింద కొనుగోలు చేసిన భూములకు యాజమాన్య హక్కులు కల్పించకపోవడంతో దరఖాస్తుదారులు గత మూడేళ్లుగా నీరిక్షిస్తున్నారు. సాదా బై నామా దారులకు న్యాయం చేయాలని పలువురు రైతులు, నాయకలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంతో గత ప్రభుత్వం నవంబర్ 2020లో దరఖాస్తులను స్వీకరించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రైతులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామసభలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించిన సందర్భాలు ఉన్నాయి. పలు దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోగా మరికొన్ని పెండింగ్‌లో ఉండిపోయాయి. దీంతో ఇప్పటికి రైతులు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. రికార్డులలో పేర్లు లేకపోవడంతో భూమిపై ఉన్న వారితో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. భూమిపై ఒకరు హక్కు కలిగి ఉండగా రెవెన్యూ రికార్డుల్లో మరొకరు నమోదయ్యారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున సమస్యలు వెల్లువెత్తడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం సాదా బైనామాల పరిష్కారానికి శ్రీకారం చుట్టింది. పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడంతో ఏళ్ల తరబడి రైతులు ఎదురుచూస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 28,314 దరఖాస్తులు రాగా 14,234 దరఖాస్తులు పరిషానఎకరమయ్యాయి. 13,080 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. సూర్యాపేట జిల్లాలో 18,542 దరఖాస్తులు రాగా 8,652 దరఖాస్తులు పరిష్కారమయ్యాయి. 8,564 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 7,962 దరఖాస్తులు రాగా 3,176 దరఖాస్తులు పరిష్కారమయ్యాయి. 3,786 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. ఇప్పటికీ పరిష్కారానికి నోచని దరఖాస్తుదారులు తహసిల్దార్ కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. స్పష్టమైన ఆధారాలు, భూములకు సంబంధించిన వివరాలు లేని కారణంగా పలు దరఖాస్తులను తిరస్కరించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. సాదా బైనామలకు సంబంధించి దరఖాస్తులు వచ్చిన తర్వాత గ్రామాల్లో విచారణ జరిపి సక్రమంగా ఉన్న వాటిని వెంటనే పరిష్కరించారు. పట్టాదారు పాసు పుస్తకాలను కూడా అందజేశారు. పలువురి రైతులు రైతు భరోసా పెట్టుబడి సాయం పొందుతున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా సవరిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు అంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారు. ఈ క్రమంలోనే మండల స్థాయిలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు ఎంతో విలువ ఉన్న సాదా బైనమాలకు ప్రస్తుతము మనుగడలో లేకపోవడంతో అన్ని రకాలుగా విచారణ జరిపిన తర్వాతే పూర్తిస్థాయి యాజమాన్యం హక్కులు కల్పిస్తున్నారు. ఏళ్ల తరబడి భూములను ఒకరు సాగు చేసుకుంటుండగా మరొకరు వచ్చి ఈ భూమి నాది అనడంతో అధికారులకు కూడా ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రైతుల మధ్య భూ వివాదాలను సృష్టించకుండా సాదా బైనామాల విషయంలో అధికారులు అత్యంత జాగ్రత్త వహిస్తున్నారు. అంతేకాకుండా భూమి మీద ఒకరు ఉండగా సాదా బైనామాలలో పేర్లు మరొకరివి ఉండడంతో వారి మధ్య వివాదాలు తలెత్తుతున్నాయి. సదర్ వివాదాలు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన సంఘటనలు కూడా ఉన్నాయి. పెద్ద మనుషుల సమక్షంలో గ్రామాల్లో పరిష్కరించుకున్నారు. ఇప్పటికీ మరికొందరు వివాదాలతో కొట్టుమిట్టాడుతున్నారు. అటు అధికారులు కానీ, ఇటు గ్రామ పెద్దలు కానీ పరిష్కారం చేయలేని పరిస్థితులు చోటు చేసుకున్నాయి. గడువులోపు దరఖాస్తులు చేసుకున్న రైతులు కూడా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి. రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు పొందాలంటే పాస్ పుస్తకాలు అవసరం. ఈ క్రమంలోనే నేటికీ సాదా బైనామాల సమస్యలను పరిష్కరించాలని పలు రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అధికారులను కోరుతున్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో చొరవ తీసుకొని పరిష్కరించుకునేందుకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ విషంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని పలువురు రైతులు కోరుతున్నారు.


# పరమేశుడిక్కడ ..బస్సులెక్కడ

## బస్సులు లేక ప్రయాణీకుల ఇక్కట్లు

## పట్టించుకోని అధికారులు

## అమావాస్య నాడైన సర్వీసులు పెంచాలి

**నార్కట్‌పల్లి, జులై 6 ప్రభాతవార్త:** పరమేశ్వరుడిక్కడ ఉన్నాడని వచ్చే భక్తులకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయని, ప్రతి నెల వేలకొద్దిగా తరలి వచ్చే భక్తులకు ఎటువంటి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని భక్తులు ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా సుదూర ప్రాంతాలనుండి కూడా భక్తులు తరలి వచ్చి తమ మొక్కులను తీర్చుకుటంఉన్నారు, కానీ వారు చెర్వుగట్టుకు చేరుకోడానికి, తిరిగి ప్రయాణానాకి కూడా వారికి బస్సులు దొకరడంలేదు.రోడ్డుపై ఎక్కడ ఆపినా బస్సులు ఆగాలి కానీ ఎంతో మంది ఎదురుచూస్తున్నా చెర్వుగట్టు ఆర్చికి ఇరువైపులా వందలాది మంది ప్రయాణీకులు బస్సులు ఆపకపోవడంతో నార్కట్‌పల్లి బస్‌డిపోకు చేరుకున్నప్పటికీ అక్కడ బస్సులు లేక, ఆహారం లేక, మరుగుదొడ్లు లేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఎక్స్‌ప్రెస్ బస్సులు కూడా బస్‌డిపోకు రాకుండా బైపాస్‌నుండే వెళ్ళిపోతున్నాయని, దీని వల్ల పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకే కాకుండా నార్కట్‌పల్లికి వచ్చే, ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక నాయకులు దుబ్బాక రాంమల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు.కామినేని ఆస్పత్రికి వచ్చే రోగులకు, వైద్యులకు, వైద్య విద్యార్థులకు కూడా బస్సులు లేకపోవడంతో వారు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది.దీంతో వారు చెప్పినంత డబ్బులు ఇచ్చినా వాహనాలలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకుని వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.అంతేకాకుండా బస్టాండ్‌లో క్యాంటీన్ సౌకర్యం లేకపోవడంతో ఎక్కువ సమయం బస్సులకు వేచి చూడాల్సి వచ్చే ప్రయాణీకులకు ఆహారం విషయంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.గత ప్రభుత్వం హయాంలో నిర్లక్ష్యానికి గురయిన బస్ డిపోను పునరుద్ధరింస్తానని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించినప్పటికి అధికారులు ఆదిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని, ప్రయాణీకులు ఇంతటి ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు.మరే ఇతర సౌకర్యాలు కల్పించలేకపోయినా కనీసం అమావాస్య రోజుల్లోనూనా బస్సు సర్వీసులనను పెంచాలని ప్రయాణీకులు కోరుతున్నారు.ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి కనీసం వచ్చే అమావాస్య వరకైనా పరిస్థితులను చక్కబెడతారేమో వేచి చూడాలి మరి.



# పల్లెల్లో మహిళకు మీ సేవకేంద్రాలు

మొదటి పేజి తరువాయి..

ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వం, ప్రైవేట్‌కు చెందిన వందలాది సేవలందిస్తున్న మీ సేవ కేంద్రాలను ఊరురా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా శక్తి పథకం కింద రాష్ట్రంలోనిస్వయం సహాయ సంఘాల మహిళలకు వీటినిమంజూరు చేయనుంది. ఆగష్టు 15 నాటికి వీటిని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తుంది. ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు చెల్లింపులతో సహా 150 కి పైగా ప్రభుత్వ 600కు పైగా ప్రైవేట్ కార్యకలాపాల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలు, నగరాల్లోని కేంద్రాల వద్దకు వెళ్లవలసి వస్తుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళా శక్తి పథకం కింద మీ సేవ కేంద్రాలను అందుబాటులోకి తేవాలనినిర్ణయించింది ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాలతో పాటు మేజర్ గ్రామ పంచాయితీల్లోనే అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాలు ఇక మారుమూల పల్లె ప్రాంతాల్లోకికూడా అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే ఈప్రక్రియను మొదలు పెట్టిన ప్రభుత్వం దశల వారీగా వీటినిమరింత విస్తరించాలని భావిస్తోంది. కొత్తగా ఏర్పాటు చేసే మీ సేవ కేంద్రాలను పూర్తిగా మహిళా సంఘాలకేకేటాయించింది. మహిళా శక్తి పేరుతో అర్హులైన సభ్యులకు వీటిని మంజూరు చేస్తోంది. జిల్లాలో మొత్తం 104 మీ సేవకేంద్రాలను మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నారు. మీ సేవ కేంద్రం ద్వారా దాదాపు 40 రకాల ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉంటాయి.ఆధార్,ధరణి, స్థానికత, ఆదాయ, కుల, జనన, మరణ ధ్రువ పత్రాలతో పాటు ఆర్టీసీ,రైల్వే, తిరుపతి దర్శనం టిక్కెట్ల రిజర్వేషన్లు వంటి సేవలను ప్రజలు తమ గ్రామం నుంచే పొందే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటు చేసే మీసేవ కేంద్రాలు ఆగష్టు 15 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావాలని ప్రభుత్వం ఆదేశించింది. జులై 20 వ తేదీ నుంచి ఈ కేంద్రాలను ప్రారంభించాలని సూచించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది ప్రజలకు ప్రభుత్వ సేవలు తమ ముంగిటే అందనున్నాయి. ఈ ప్రక్రియ విజయవంతమైతే డిమాండ్‌కు అనుగుణంగా మరికొన్ని గ్రామాల్లో కూడా మీసేవ కేంద్రాలను విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎంపిక ఎలా : మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ఆయా జిల్లాల గ్రామీణాభివృద్ధి సంస్థ డిఆర్డీఏ అధికారులు సన్నాహాలు మొదలు పెట్టారు. ఈకేంద్రాల నిర్వహణ బాధ్యతలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులకే అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించడంతో అర్హులైన వారిని ఎంపిక చేసే ప్రక్రియమొదలు పెట్టారు. మీసేవ కేంద్రాలు మంజూరైన గ్రామాల్లో గ్రామైక్య సంఘాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మీసేవ కేంద్రాల నిర్వహణపై ప్రాథమికంగా అవగాహన కల్పిస్తున్నారు. ఆయాసంఘాల నెలవారిపొదుపుతో పాటు వాటి ప్రగతి, స్త్రీనిధి, బ్యాంకు లింకేజ్‌లద్వారా తీసుకున్న రుణాల వివరాలను సేకరిస్తున్నారు. అలాగే రుణాల రికవరీ ఎలా ఉంది? అనే అంశాలనుపరిశీలించి వీటి ఆధారంగా సంఘంలోని సభ్యులను ఎంపిక చేస్తున్నారు. ఇంటర్ అంతకంటే ఎక్కువగా చదువుకున్న సభ్యురాళ్లకు ఈ కేంద్రాల నిర్వహణకు అర్హులుగా ప్రభుత్వం ప్రకటించింది. గ్రామైక్య సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి మీసేవ కేంద్రం నిర్వహణకు ముందుకు వచ్చే మహిళ జాబితాను తీసుకొని వీరిలోఒకరినిఎంపిక చేసే బాధ్యత సంఘాలకే అప్పగిస్తున్నారు. ఎక్కువ మందికి సమాన అర్హతలుంటే ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. కేంద్రం నిర్వహణ సేవలపై మీ సేవ సంస్థ ద్వారా శిక్ష ఇస్తారు. అనంతరంఆయా మహిళా సంఘాలతో మీ సేవసంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది.కేంద్రాలలో ప్రభుత్వం నిర్దేశించిన రుసుముల మేరకు పారదర్శకమైన సేవలందిస్తారు. మీ సేవ అధికారులు ఎప్పటికప్పుడు ఆయా కేంద్రాలను పరిశీలించి వాటి నిర్వహణను పర్యవేక్షిస్తారు. నెల రోజుల పాటు శిక్షణ ఇస్తారు. ఈ నెలాఖరువరకు ఆపరేటర్లు ఎంపిక అనంతరం వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇచ్చి అనంతరం ఆగస్టు 15 నాటికి వాటిని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తుంది.

**ప్రభుత్వ భవనాల్లో కేంద్రాల ఏర్పాటు :** కొత్తగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న మీ సేవ కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. శ్రీనిధి స్థానికంగా ఉన్న గ్రామపంచాయితీ, ప్రభుత్వ పాఠశాల, రైతు వేదిక,అంగన్వాడీ కేంద్రం భవనాలు, ఇతరప్రభుత్వ భవనాలు, వాటి ప్రాంగణాలలో మీసేవ కేంద్రానికి 10 అడుగుల పొడువు, పది అడుగుల వెడల్పుతో వసతి కల్పిస్తారు. గ్రామ పంచాయితీలు, మహిళాసంఘాల భవనాలు, కమ్యూనిటి భవనాలు, యువజన సంఘాల భవనాల్లో మాత్రమే ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టంగా పేర్కొంది.

**రూ. 2.50 లక్షల రుణ సహాయం :** మీ సేవ కేంద్రాలు మంజురైన వారికి వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వం రుణ సహాయం అందచేయాలని నిర్ణయించింది. మీసేవ ఏర్పాటు చేసే సభ్యురాలికి గ్రామైక్య సంఘం సిఫారసుతో స్త్రీనిధి ద్వారా రూ. 2.50లక్షల వరకు రుణం మంజూరు చేస్తారు. ఈ రుణంతో మీసేవ కేంద్రం ఏర్పాటుకు కావాల్సిన కంప్యూటర్, ప్రింటర్,కెమెరా, ఇంటర్నెట్, జీపీఎస్, బయోమెట్రిక్ పరికరాలు,టేబుళ్లు వంటిని సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం ద్వారా అందే దాదాపు 40 సేవల ద్వారా మీ సేవ నిర్వాహకులకు ఆదాయం సమకూరుతుంది. కేంద్రాలు ప్రారంభమైన తర్వాత ఆయా సంఘాలు రుణాన్ని నెలనెల తిరిగి చెల్లించాలి.

# కేపిఆర్ నగర్‌ను ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతా

## : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

<u>*చౌటుప్పల్, జూలై 6 ప్రభాతవార్త*</u>

చౌటుప్పల్ మున్సిపాలిటీకే ఆదర్శవంతమైన కళ్లెం పెంటారెడ్డి కాలనీని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దడ ం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. కాలనీలో లో ఓల్టేజి సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన 100కెవి.ట్రాన్స్‌ఫార్మర్‌ను శనివారం ఆయన ట్రాన్స్‌కో ఎఇ సతీష్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో సువిశాలమైన కాలనీలో కాలనీ అసోసియేషన్‌కు అండగా ఉంటూ ఇంటింటికి కృష్ణా జలాలు, డ్రైనేజి, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అద్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా కాలనీలో డ్రైనేజి సమస్య ఉందని, ఇంటింటికి కృష్ణా జలాలను అందించాలని, మున్సిపాలిటీకి కేటాంచిన పార్కుల్లో మామిడి, కొబ్బరి, మొక్కల సాగు చేయడం కోసం తమకు అనుమతించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తొలి సారిగా కాలనీకి వచ్చిన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజును ఘనంగా సత్కరించారు. అదే విధంగా నూతన కాలనీ పాలకవర్గ



సభ్యులను మున్సిపల్ చైర్మన్ రాజు ఘనంగా సత్కరించారు. కాలనీ అసోసియేషన్ అద్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాద్యక్షులు యానాల రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి అవిశెట్టి లింగస్వామి, గౌరవ సలమాదారులు బూర్గు కృష్ణారెడ్డి, పర్నె నర్సిరెడ్డి, దర్శనపు యాదయ్య, వెల్గ రాజిరెడ్డి, లీగల్ అడ్వాజర్ బొంగు గోపాల్, కార్యదర్శి బొంగు వెంకటేశం, గజం తులసీరాం, బొక్క విక్రమ్‌రెడ్డితో పాటు పంతంగి మాజీ సర్పంచు బాతరాజు సత్యం, పట్టణ వాసులు చింతల నర్సిరెడ్డి, చింతల మధుసూదన్‌రెడ్డి, ఉప్కాగుల రమేష్, ఉయ్యాల జంగయ్యగౌడ్, కొండ రవీందర్, చెవ్వగోని వెంకటేశం తదితరులున్నారు.

# జంతు ప్రేమ మంచిదే..

# జాగ్రత్తలు పాటించాలి

<u>*బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త*</u>

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో శనివారం ప్రపంచ జూడోసిస్ డే మైక్రో బయాలజీ విభాగం ఆద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ.వికాస్ బాటియా మాట్లాడుతూ జంతువులతో ప్రేమగా ఉండటం మంచిదేనని, దాని వల్ల వాటి వల్ల పొంచి ఉన్న రోగాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 1885లో జూన్ 6న మొదటి సారిగా రేబిస్ వ్యాక్సిన్‌తో నాటి నుంచి ప్రపంచ జూనోసిస్ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. జంతువులు మానవుల మధ్య సంక్రమించే జూనోటిక్ వ్యాధుల ప్రభావం గుర్తింపుగా ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ వ్యాధులతో ప్రమాదాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వాటిని తగ్గించే పద్దతులను ప్రోత్సహించడానికి ఎంతో ఉపయోగ



పడుతుందన్నారు. ఈ సందర్భంగా జూనోటిక్ వ్యాధుల నివారణ అనే అంశంపై రంగోళి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ మైక్రో బయా లజీ ప్రొ.రాహుల్ నారంగ్, డా౹౹లక్ష్మి జ్యోతి, నిఖిత్ షిరిన్, ఆర్.శ్యామల, రాజా, సునిల్, చవాన్ తదితరులున్నారు.

# సహకార రుణాలను సద్వినియోగం

# చేసుకోవాలి : చింతల దామోదర్‌రెడ్డి



<u>*చౌటుప్పల్, జూలై 6 ప్రభాతవార్త*</u>

102వ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా ప్రాథమియ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణలో శనివారం ఆ సంఘం అద్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో సహకార పత్రికా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎస్.లింగోటం గ్రామానికి చెందిన ఆకుల రవికుమార్ రైతుకు మంజూరు అయిన కోళ్ళఫారం లోను చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కోళ్ల ఫారాలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, డైయిరీ ఫారాలు తదితర దీర్ఘకాలిక రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ పబ్బతి వెంకటేశం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, దొడ్డి శ్రీశైలం, దౌడి బాలరాజు, గుండెబోయిన రూపమ్మ, మల్లయ్య, సంఘం కార్యదర్శి వై.రమేష్ తదితరులున్నారు.

# ఘనంగా జగ్జీవన్‌రావ్ వర్ధంతి వేడుకలు

<u>*బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త*</u>



బీబీనగర్ మండల కేంద్రంలో శనివారం కేంద్ర మాజీ కార్మిక శాఖా మంత్రి బాబు జగ్జీవన్‌రావ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహంచారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం అద్యక్షులు పొట్ట నవీన్‌కుమార్ మాట్లాడుతూ దళజత మహోన్నత నేతగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, మద్దూరు జంగయ్య, జక్కి నగేష్, సుర్కంటి జంగారెడ్డి, అమరేందర్, పొట్ట వెంకటేశ్వర్లు, మహేష్, పాశం బాలయ్య, పొట్ట బాబు, రాజు, శివ, నాని తదితరులున్నారు.

# ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ

# వర్ధంతి వేడుకలు

**బీబీనగర్, జూలై 6 ప్రభాతవార్త**



డా౹౹శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి, వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని శనివారం ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ముస్కి సుధాకర్‌రెడ్డి, కాసుల శ్రీకాంత్‌గౌడ్‌ల ఆధ్వరయంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం భవిష్యత్తు తరాలకు ప్రకృతి వనం అందించే గొప్ప ఆస్తి అని తెలిపారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యర్కమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షులు సుక్రంటి జంగారెడ్డి, బి.గోపాల్‌రెడ్డి, కొలను లక్ష్మారెడ్డి, పిట్టల అశోక్, జగన్మోహన్‌రెడ్డి, సదానందం, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కసగోని వంశీ, ప్రదీప్‌గౌడ్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

<u>*పెన్‌పహాడ్,6జులై,ప్రభాతవార్త:*</u>



రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన వృధ్ధురాలు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనంతారం గ్రామంలో చోటు చేసుకుంది.శనివారం ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండలం పిల్లలమర్రి గ్రామానికి చెందిన చెరకుపల్లి గురవమ్మ (72) అనంతారంలో ఉన్న తన చెల్లెలు దగ్గరికి గత నెల 24 విచ్చేసింది, మండలంలోని నాగులపహాడ్ గ్రామంలో మరో చెల్లెలు లక్ష్మి ఆమె వద్దకు వెళ్లడానికి కుమారుడు ఒగ్గు అశోక్ ద్విచక్రవాహనంపై వెళుతుండగా అనంతారం గ్రామ శివారులో అతివేగంగా వెళుతున్న ద్విచక్రవాహనానికి గేదెలు అడ్డు రావడంతో ఇద్దరు కిందపడిపోయారు.కాగా గురువమ్మకు తీవ్ర గాయాలు కావడంతో సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది.మృతురాలి భర్త 2013లో చనిపోగా,పిల్లలకు లేకపోవడంతో తన చెల్లెలు కుమారుడిని సాదుకుంటుంది.మృతురాలి మేనల్లుడు మామిడి వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

# అనారోగ్యంతో బ్రెయిన్ డెడ్ అవయవాలు దానం

<u>*మిర్యాలగూడ, జూలై 6 ప్రభాతవార్త*</u>



కడెవడు దుఃఖంలో కూడా అ తల్లిదండ్రులు అదర్శవంతమైన నిర్ణయం తీసుకొని అవయవాలు దానం చేయడంతో.. మరికొన్ని ప్రాణాలను కాపాడిన వారయ్యారు. మిర్యాలగూడ పట్టణంలోని ముత్యాలమ్మగుడి బజార్‌కు చెందిన బంటు వెంకటేశ్వర్లు-మీనాక్షి దంపతులు వారికి కుమార్తెతో పాటు కుమారుడు బంటు మహేష్ (18) ఉన్నారు. వెంకటేశ్వర్లు వృత్తిరీత్యా పట్టణంలోని బదిర కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తుండగా కుమారుడు మహేష్ బిటెక్ విద్యనభ్యసిస్తున్నాడు. కాగా గత 15 రోజుల క్రితం మహేష్‌కు బ్రేయిన్‌లో అనారోగ్య కారణాలు ఏర్పడ్డాయి. హైద్రాబాద్‌లోని ఒక కార్పొరేట్ అసుపత్రిలోదాదాపు 20లక్షలు ఖర్చుపెట్టి వైద్యం అందించినప్పటికీ నయం కాకపోగా బ్రెయిన్‌డెడ్ అయిపోయినట్లు బంధువులు తెలిపారు. ఎదిగిన కుమారుడు కళ్లముందే జీవచ్ఛవంలా మారిపోవడంతో అ దంపతుల బాధ వర్ణనాతీతంగా మారింది. అయినప్పటికీ అంతటి దుఃఖంలోనూ కుమారుడి అవయవాలను దానం చేశారు. తల్లిదండ్రుల నిర్ణయాన్ని పలువురు అభినందిస్తున్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ హైదరాబాద్ బోవెన్‌పల్లి డైమండ్ పాయింట్‌లో 360 గజాల ప్లాట్ అమ్మకానికి ఉంది 1,35,000/- per yd. Call 9888899333.
(Ro.No.12808)

★ In Bhondir 280 Sq Yards Independent House For Sale On Land Value Near Old Bus Stand Ready To Move, Ramesh- 9347392205.
(Ro.No.13554)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

-డాక్టర్ వైష్ణవి

మునగాల ప్రభాతవార్త:

ఇంటి పరిసరాలు చుట్టూ పరిశుభ్రత ఉన్నట్లయితే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తాడువాయి పల్లె దవఖాన సిబ్బంది వైష్ణవి సంగేపు సుచరిత అన్నారు. రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం తాడువాయి గ్రామంలో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత, దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుత సీజన్లో వర్షపు నీరు ఇంటి ఆవరణలో నిలువ లేకుండా చూసుకోవాలని వివరించారు.. వైద్య సిబ్బంది మురికి నీటి నిలువల్లో దోమ లార్వా నివారణకు టెమీఫాస్ ద్రావణాన్ని చల్లారు. ప్రతి



ఒక్కరు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు మయూరి, కలమ్మ, షాఫీర్ని శబేగం, హుస్సేన్‌నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికేట్‌ల పంపిణీ

నడిగూడెం,జూలై 05, ప్రభాతవార్త :



మండలంలోని సిరిపురం గ్రామంలో నాబార్డ్ ఆర్థిక సహకారంతో మల్లెల రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 15 రోజులుగా పొదుపు సంఘాల మహిళలకు నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. శాస్త్రవేత్త డా.నర్సింహారెడ్డి, శిక్షణ పొందిన వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... సేంద్రియ ఉత్పత్తులతో స్వయం ఉపాధి పొందవచ్చునని అన్నారు. ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని అన్నారు. సేంద్రియ పద్ధతులపై అవగాహన కల్పించారు. నాబార్డ్ ఏజీఎం సత్యనారాయణ మాట్లాడుతూ .. సేంద్రియ వ్యవసాయం అందరి బాధ్యత అన్నారు. ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమమాలిని, ఎస్‌బిఐ మేనేజర్ యాదగిరి, మల్లెల రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ కొండారెడ్డి, ఆదర్శరైతులు శేషుకుమార్, కవిత, బుచ్చిరాములు, కో.ఆర్డినేటర్ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో కోదాడ యువకుడు మృతి

కోదాడ ప్రభాతవార్త:

సింగపూర్‌లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న పట్టణానికి చెందిన యువకుడు ప్రమాదవశాత్తు సింగపూర్లో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన చోడవరపు శ్రీనివాసరావుకు ముగ్గురు కుమారులుండగా పెద్ద కుమారుడు లండన్ లోనూ రెండవ కుమారుడు సింగపూర్‌లో ఉద్యోగాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ద్వితీయ కుమారుడు పవన్ శుక్రవారం బీచ్‌కి వెళుతున్నాను అని తన స్నేహితులకు చెప్పి వెళ్లినట్లు తెలిపారు.



సాయంత్రానికి బీచ్ ఒడ్డున శవమైతేలినట్లు, మృతదేహాన్ని పాస్పోర్ట్ సహాయంతో పోలీసులు గుర్తించి తన మిత్రులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. కుమారుని మరణ వార్తతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న దృశ్యం స్థానికులను కలిసి వేసింది కుమారుని మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు ప్రయత్నించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

నడిగూడెం,జూలై 05, ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాలు పొందాలంటే రేషన్‌కార్డులు తప్పనిసరి కావడంతో వెంటనే ప్రభుత్వం ధరఖాస్తులు చేసుకున్న వారందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సీపీయం నాయకులు, డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. ఏండ్ల తరబడి రేషన్‌కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా త్వరలో కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేసి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలంటే రేషన్‌కార్డులు తప్పనిసరి కావడంతో ప్రభుత్వం తొందరగా కార్డులు అందజేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# గంజాయి నిర్మూలనపై అవగాహన

నడిగూడెం,జూలై 05, ప్రభాతవార్త :

స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో శనివారం గంజాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా యువకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై అజయ్‌కుమార్ మాట్లాడుతూ .. గంజాయి అక్రమ సరఫరా నిర్మూలనకు యువత సహకరించాలని అన్నారు. గంజాయితో కలిగే దుష్ఫలితాలను వివరించారు. ఎవరైనా గంజాయి తాగినట్లు తెలిస్తే సమాచారం అందజేయాలని క్రయవిక్రయాలకు సంబంధించి సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా పెద్దమ్మ తల్లి పండుగ

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి దేవస్థానం మూడో వార్షికోత్సవం పురస్కరించుకొని ముదిరాజుల ఆధ్వర్యంలో బోనాలతో పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి మొక్కులను తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీర్చే పెద్దమ్మతల్లి సన్నిధికి భారీ సంఖ్యలో హాజరైన పూజలు చేశారు. ముదిరాజుల ఆరాధ్యదైవమైన అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతకాయల ఉపేందర్, వేట సైదారావు, పిట్ల శ్రీను, కంటూ శ్రీను, శేఖర్, వేట శివాజీ, కొమరయ్య, అశోక్, కృష్ణ, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బొడ్రాయికి జలాభిషేకం

**కోదాడ ప్రభాతవార్త:** పట్టణంలోని బొడ్రాయి అమ్మవారికి ఆదివారం జలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బొడ్రాయి ప్రతిష్ట నిర్వహణ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పచ్చని పంటలతో మా ప్రాంతం కళకళలాడాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం కానున్న ఈ జలాభిషేక కార్యక్రమంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# ఇద్దరు తెలియని వాహనం ఢీ

-ఇద్దరు మృతి, ఒకరికి తీవ్రగాయాలు

మునగాల ప్రభాతవార్త:



గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు మృతి చెందగా ఒకరు గాయాలపాలైన సంఘటన మండల పరిధిలోని మాదారంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర రాష్ట్రం బాపట్ల జిల్లా నిజాంపేట మండలం పల్లపట్ల గ్రామానికి చెందిన వాగ్గేశ్వరపు పవన్ కుమార్ (19), భోగేశ్వరపు వెంకటకృష్ణ (13), చౌటేశ్వరరావు హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తున్న క్రమంలో మార్గమధ్యయన మాధవరంలో గుర్తు తెలియని వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదంలో పవన్ కుమార్ అక్కడికక్కడ మృతి చెందగా తీవ్ర గాయాలైన వెంకటేష్ చికిత్స పొందుతూ మృతి చెందారు. చౌటేశ్వరరావు గాయాల పాలయ్యారు. మృతులు పవన్ కుమార్ తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కోదాడ ప్రభాతవార్త:



పట్టణంలోని దుర్గాపురం సమీపంలో గల కేటీఎస్, రేస్ కళాశాల మధ్య జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో 700 సంవత్సరాల వయస్సు గల వృద్ధుడి మృతదేహాన్ని పట్టణ పోలీసులు స్థానికుల సమాచారం మేరకు గుర్తించారు. సదరు స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తి తెల్లటి చొక్కా ధరించి కళ్ళజోడు పెట్టుకొని ఉన్నాడు. మృతుడికి సంబంధించిన వారు ఉంటే కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రావు వర్ధంతి

నడిగూడెం,జూలై 05, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నడిగూడెంలో బాబుజగ్జీవన్‌రావు వర్ధంతిని శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. దళితుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. జగ్జీవన్‌రావు ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డా.కత్తి వెంకటేశ్వర్లు, పిట్ల గనుపుల మోషె, ఏపూరి పర్వతాలు, బాణాల నాగరాజు, సుధీర్, నవీన్, సైదులు, రాములు, రమేష్, విజయరామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతి






***నల్లగొండ అర్బన్ ప్రభాత వార్త:***

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఎదురుగా ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశాడని అన్నారు. అణగారినివర్గాల కోసం ఎన్నోఉద్యమాలు చేశాడని అన్నారు. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా పనిచేయాలని తెలిపారు. ఎఐసిసి నేత రాహుల్ గాంధీ, సి.ఎం. రేవంత్ రెడ్డినాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ ఛైర్మన్‌బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్లగొండ, తిప్పర్తిమాజీ జెడ్పిటిసిలు వంగూరి లక్ష్మయ్య పాశం రామ్ రెడ్డి నల్లగొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, గోలి రవి, నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి, పోలే జయకుమార్, బోగరిరాంబాబు, గురిజ వెంకన్న, వెంకట్‌రెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్ కంచర్లఆనంద్ రెడ్డి, తోలకొప్పుల గిరి, దాసరి విజయ్, బైరు ప్రసాద్, సిద్దార్థ, మునిమద్ది సాయి,నరేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలంటూ ధర్నా



***డిండి, జూలై 6,ప్రభాతవార్త***

విద్యార్థుల సమస్యలు పట్టించుకోని డిండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్‌లు మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను, విద్యార్థులు ఉన్నటువంటి గదులను పరిశుభ్రంగా ఉంచకపోవడం వలన గతవారం 10రోజుల నుండి దాదాపు 16 మంది విద్యార్థులను ఎలుకలు కరవడం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. పరిసరాల అపరిశుభ్రత వలన విద్యార్థులు నిత్యం అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు కూడా భద్రత కొరవడిందన్నారు. గత వారం రోజుల నుంచి ఉడికి ఉడకని ముద్దలాంటి అన్నం పెడుతున్నారని, అన్నం తినలేక విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. తిన్న విద్యార్థులు అనారోగ్యానికి గురవుతూన్నారని వీటిపై ప్రిన్సిపాల్‌ని వివరణ అడగగా నిర్లక్ష్యంగా పొంతన లేని సమాధానాలు చెప్పున్నారన్నారు.ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వలెనే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఘటనపై ఆందోళన చెందుతున్నారని వెంటనే పై అధికారులు ఈ ఘటనపై విచారణ చేసి ఈ ఘటనకు బాధ్యులైన ప్రిన్సిపల్ మరియు సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సూరిగి వినయ్, డివిజన్ సహాయకార్యదర్శి ఎనమల్ల సాయి,ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు నూతనగంటి హనుమంతు,బి వెంకటేష్, బి.అరవింద్, శశి, అరుణ్, జగదీష్, మహేష్, శశాంత్,భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్**



**దేవరకొండ, జులై 6,ప్రభాతవార్త:** ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వ నిబంధనలను పాటించని విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారని పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. పర్మిషన్ లేని పాఠశాలలపై, సిబిఎస్ పేరుతో తల్లిదండ్రులు మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఈ సందర్భంగా కోరారు. ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం ఫీజులను నియంత్రించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ అట్టి విద్యాసంస్థలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. విద్యాహక్కు చట్టం అమలు చేసి ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేష్ రాహుల్, రవి, రాము, చరణ్, లోకేష్, రాకేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ నూతన ప్రెస్‌క్లబ్ కమిటిని సన్మానించిన బిసి సంఘం నాయకులు

***దేవరకొండ, జులై 6,ప్రభాతవార్త:***



దేవరకొండ నూతన ప్రెస్‌క్లబ్ కమిటిని బిసి సంఘం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. శనివారం పట్టణంలో స్థానిక ఐబి ప్రాంగణంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు గిరిధర్‌రావు, అధ్యక్షులు వైయస్ కరుణాకర్, ప్రధాన కార్యదర్శి పసుపులేటి శివప్రసాద్, కోశాధికారి అవిరినేని శ్రీపతిరావు, ఉపాధ్యక్షులు జూలూరు వెంకటయ్య గౌడ్, ముదిగొండ రామదాస్, సింగం నారాయణ, సహాయ కార్యదర్శి దర్శనం విష్ణుతో పాటు కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు ఫోర్త్ పిల్లరని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సమాచారం చేరవేస్తూ నిజాన్ని నిర్భయంగా ఎప్పటికప్పుడూ ప్రజలకు తెలియజేయడమే జర్నలిస్టుల పని అని పేర్కొన్నారు. జర్నలిస్టులను గౌరవించుకోవడం సమాజ విధి అని అన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంఘం నాయకులు కూరెళ్ళ కృష్ణమాచారి, చొల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య, శిరందాస్, జగదీశ్వర్, నక్క వెంకటనారాయణ, బ్రహ్మాచారి, అంజయ్య, చిత్రియాల శ్రీనివాస్, పగిడిమర్రి శ్రీనివాస్, రామకృష్ణచారి, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐలో ప్రవేశాలకొరకు దరఖాస్తుల ఆహ్వానం

***డిండి, జూలై 6,ప్రభాతవార్త***

ప్రభుత్వ ఐటిఐ డిండిలో కోప, డ్రాట్ మెన్ సివిల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్,స్టెనోగ్రఫి (ఇంగ్లీష్), వెల్డర్ ట్రేడ్ల యందు రెండవ విడత సీట్ల భర్తీ కొరకు పదవ మరియు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన వారు అడ్మిషన్ కొరకు 04.07.2024 నుండి 15.07.2024 లోగా ఆన్ లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ బయ్య మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు.రిజిస్ట్రేషన్ కొరకు ఫోన్ నంబర్, ఎస్ఎస్‌సి మోమో, 4 నుండి 10 తరగతి వరకు బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రములు,ఈ-మెయిల్ ఐ.డి.,మరియు ఫోటోతో ఇంటర్నెట్‌లో దరఖాస్తు చేసుకోవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థిని అభినందించిన వస్కుల సత్యనారాయణ

***దేవరకొండ, జులై 06, ప్రభాతవార్త:***



దేవరకొండ పట్టణానికి చెందిన గంజి శ్రీనివాస్ విజయలక్ష్మిల కుమార్తె గంజి హర్షిని ఇటీవల బాసర ట్రిపుల్ ఐటిలో సీటు సాధించారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థిని అభినందించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమ క్షణతో చదువుకొని మంచి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని, విద్యతో పాటు సమాజ అవగాహన చేసుకోవాలన్నారు. అలాగే దేవరకొండకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి నిరంజన్, వనం బిక్షమయ్య, గాజుల రాజేష్, పి.జె శ్యామ్ సన్, పగిడి మర్రి శ్రీనయ్య, వనం శ్రీనివాసులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పనుల తీరుపట్ల సంతృప్తి వ్యక్తం

**...జలశక్తి అభియాన్ అధికారులు**

**చింతపల్లి,6జులై,ప్రభాతవార్త:** జలశక్తి అభియాన్ సందర్శనలో భాగంగా జల శక్తి అభియాన్ అధికారులు శనివారం చింతపల్లి మండలంలో సందర్శించారు. చింతపల్లి, మదనాపురం,గోడుకొండ్ల గ్రామ పంచాయతీలలో కేంద్ర జల వనరుల శాఖ సహాయ కార్యదర్శి దివాకర్ మహంతి ,డిఆర్‌డిఏ , డిఆర్‌డివో నాగిరెడ్డి,పథక సహాయ సంచాలకులు బాలకృష్ణ, జలశక్తి అభియాన్ పనులను పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేసి అందరిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో సి.సుజాత, ఎంపివో తస్నీరు ప్రవీణ్ శ్రీధర్,ఏపివో శౌరి రెడ్డి,ఇంజనీరింగ్ కన్సల్టెడ్ ఎంజి సుధీర్, క్లస్టర్ పిఏ ఎండి జహీర్, టెక్నికల్ అసిస్టెంట్లు ఎం.వెంకటయ్య, డి.యాదయ్య, రమావత్ రాజు ,పద్మారెడ్డి, చింతపల్లి, మదనాపురం, గోడుకొండ్ల పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, కవిత, పద్మ, చింతపల్లి ఫీల్డ్ అసిస్టెంట్‌లు రవి,కృష్ణమ్మ, జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.






# విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలి

**చండూరు రూరల్,6జులై,ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటాలు ఉధృతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య మాజి జిల్లా అధ్యక్షులు నలపరాజు సతీష్ కుమార్ అన్నారు.చండూరులోని సిపిఐ కార్యాలయంలో మండల కమిటీల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలో ఉన్న సమస్యలను, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్క రించాలన్నారు. అదేవిదంగా కార్పోరేట్,ప్రైవేట్ విద్యసంస్థల్లో అధిక ఫీజులను అరికట్టాలని ఆయన అన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ,యువజన రంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య పోరాటాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగేల వెంకటేష్,ఏఐటియుపి మండల కార్యదర్శి దోటి వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి ఈరిగి ప్రవీణ్,జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్,




ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపటి పరమేష్,మండల కార్యదర్శి కొండేటి సాయి ,పల్ల చరణ్,గంటా శివరాం రాజు, నిఖిల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

**మునుగోడు,6జులై,ప్రభాతవార్త:**

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పక్షయోత్స తవాలను పురస్కరించుకుని బిజెపి నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణుకుమార్,జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్‌రెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు మాదగోని నరేందర్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు



కర్నాటి శేఖర్ గౌడ్,కర్నాటి లింగయ్య,దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్,మేక మాధవరెడ్డి,పులకరం నర్సింహ,పోలె వెంకటేశ్వర్లు, ఈద రాము,డాక్టర్‌లు,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జి జయంతి వేడుకలు

**ఆలేరు ప్రభాతవార్త:**



డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే దేశం–ఒకే చట్టం – ఒకే ప్రజా – ఏక్త భారత్ నినాదంతో కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు కోరుతూ ఒకే తాటిపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేసిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయన కలలను సహకారం చేసిన వ్యక్తి, 370 ఆర్టికల్ రద్దు చేసిన మహానుభావుడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ అని, దేశ అభివృద్ధ్ధ జరగాలంటే అది బీజేపీతోటే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి శీను, ఉపాధ్యక్షుడు మాస పేట రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు భోగ శ్రీనివాస్, యూత్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మండల యువ మోర్చా అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకులు తీరాల నరసింహులు, మిట్టపల్లి భాస్కర్, అంకం శ్రీనివాస్, సందీప్, శ్రీకాంత్, కిషోర్, పరశురాములు, భాను తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**గుండాల ప్రభాతవార్త:**




స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త దేశానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని రామ్ విగ్రహానికి జలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ, దళిత దండు నాయకులు సిరిపురం దశరథలు మాట్లాడుతూ.. సమాజంలో ఎందరో జన్మిస్తుంటారు, గతిస్తూనే ఉంటారని, కొందరు మాత్రమే కార్యం కోసం జన్మించి ఆ కార్యాన్ని పూర్తి చేసి భౌతికంగా ఈ లోకానికి దూరమై ప్రజల హృధయాల్లో నిత్యం జీవించే ఉంటారని, వారిని మాత్రమే కారణజన్ములు అంటారన్నారు. భారత మాత ముద్దుబిడ్డ, నవభారత నిర్మాణ సారధి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండల్ రావు, యాదగిరి, నరేష్, సైదులు, రాజమల్లు, కళ్యాణ్, సోమనర్సయ్య, భరత్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై బంగారం అపహరణ

**డిండి, జూలై 6,ప్రభాతవార్త** గుర్తుతెలియని వ్యక్తి పట్టపగలు ఓ ఇంట్లో చొరబడి బంగారం చోరీకి పాల్పడిన సంఘటన మండలకేంద్రమైన డిండిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ రాజు, బాధితురాలు వెల్లడించి వివవరాల ప్రకారం డిండి పట్టణంలోని మార్కెట్ బజార్‌కు చెందిన కొరివి వెంకటరమణమ్మ ఇంట్లో మధ్యాహ్నం ఓ వ్యక్తి చొరబడి ఆమెపైవున్న ఉన్న నాలుగున్నర తులాల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పారిపోయాడు. ఈమేరకు బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్ఐ రాజు వెల్లడించారు.

# టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షునిగా ఉస్మాన్ ఎన్నిక

**మోటకొండూర్ ప్రభాతవార్త:**



టీయూడబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షునిగా మండలంలోని తేరాల గ్రామానికి చెందిన ఎస్కే ఉస్మాన్, మండల ఉపాధ్యక్షులుగా మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లోడి చంద్రశేఖర్, కోశాధికారిగా వంగపల్లి మొగులయ్య, సహాయ కార్యదర్శిగా బొజ్జ రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం సంఘ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యంబ నర్సింహులు, పోతాంశెట్టి కరుణాకర్‌లు ప్రకటించారు. వారి వెంట జిల్లా కమిటీ సభ్యులు సురపంగా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన సన్‌షైన్ విద్యార్థులు

**చండూరు,6జులై,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ట్రిపుల్ ఐటి ఫలితాలలో మంచి ర్యాంకు సాధించిసన్‌షైన్ పాఠశాల విద్యార్థులు టి.రమ్యశ్రీ,జి.సారికలు బాసర త్రిపుల్ ఐటిలో సీటు పొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న శనివారం విద్యార్థులను ఘనంగా సన్మానించి వారిని ప్రోత్సహిస్తూ పాఠశాలకు,తల్లిదండ్రులకు ఇంకా మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అభినందించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు కూడా మంచి హోదాలో ఉన్నారని గుర్తు చేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలన్నారుర.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ,ప్రిన్సిపాల్ రవికాంత్,లతీఫ్ పాషా,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలలో వాటర్ మోటార్ సౌకర్యం

**...కస్తూరి శ్రీ చరణ్**



**నాంపల్లి,6జులై,ప్రభాతవార్త:** నాంపల్లి మడల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థుల సౌకర్యార్థం బోర్ వేయించి మోటార్ ఫిట్ చేయించారు.కస్తూరిబా ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్. కెజివిబిలో విద్యార్థినిలు నీటి వసతి లేక ఇబ్బందులు పడుతుండటంతో పాఠశాల సిబ్బంది ద్వారా ఆయన విషయం తెలుసుకుని ,విద్యార్థినిలు ఇబ్బంది పడకుంగా వారి సౌకర్యంకోసం శనివారం బోర్ వేయించి మోటార్‌ను ఫిట్ చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కస్తూరి శ్రీ చరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రి పదవి ఇవ్వాలని ప్రత్యేక పూజలు

**ఆలేరు ప్రభాతవార్త:**

ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం సిద్ధులు శనివారం విజయవాడ ఇంద్రకీలాద్రిలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంత్రి పదవి రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# శ్యాంప్రసాద్ ముఖర్జీ కలలు కన్న ఒకేదేశం

### బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మైళ్ళ నరసింహ

**చిట్యాల రూరల్, జూలై 06, (ప్రభాతవార్త):** ఒకే దేశం ఒకే ప్రధాని, ఒకే రాజ్యాంగం శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయమని అది ప్రస్తుతం అమలు చేయడం జరిగిందని బిజెపి నకిరేకల్ నియోజక వర్గ కన్వీనర్ మైళ్ళ నరసింహ అన్నారు. జన సంఘ్ వ్యవ స్థాపకుడు డా. శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని శనివారం చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం మొత్తానికి హిందువులకు ముస్లింలకు ఒకేవిధమైన పౌరసత్వం ఉండాలి. ముఖర్జీ ఉద్ఘాటించారని తెలిపారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ని, దేశ విభజన, బెంగాల్ విభజనను వ్యతిరేకించారన్నారు. ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అంటూ ఏక్ భారత్ అనే నినాదంతో అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి



డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ 63వ బూత్ అధ్యక్షుడు రాచకొండ నరేష్, బిజెవైఎం నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్ నాయకులు గంజి వివేకానంద, నీల నరసింహ, రాచకొండ మల్లేష్, మైళ్ళ పరమేష్, రెడపాక రాజశేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

**చిట్యాల, జూలై 06, (ప్రభాతవార్త):**



భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా చిట్యాల పట్టణంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి వెంకన్న, ఎద్దులపురి కృష్ణ, దేవనక పెద్దులు, రెముడాల మధు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

**చిట్యాల రూరల్, జూలై 06, (ప్రభాతవార్త):**



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని పలు వార్డుల్లో అవసరమైన ప్రదేశాల్లో నూతన విద్యుత్ స్తంభాలను శనివారం ఏర్పాటు చేశారు. గ్రామంలోని కొన్ని ప్రదేశాల్లో విద్యుత్ స్తంభాలు లేక విద్యుదీపాలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళలో ప్రజలు, ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో భాగంగా ఆ పార్టీ జిల్లా నాయకుడు కంచర్ల వెంకటరెడ్డికి కాలనీవాసులు వివరించగా ఆయన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల దృష్టికి తీసుకెళ్ళారు. ఈ మేరకు ఎమ్మెల్యే వీరేశం స్పందించి విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించి ఏర్పాటు చర్యలు తీసుకున్నారు. నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు ద్వారా ఆ ప్రాంతానికి మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించినట్లయింది. ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న, గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, తదితరులు విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గ్రామస్తులు తరుపున ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేతేపల్లి మండల ప్రత్యేక అధికారిగా డి. నాగేశ్వర్‌రావు

**కేతేపల్లి, జూలై 06, (ప్రభాతవార్త):**



కేతేపల్లి మండల ప్రత్యేక అధికారిగా డి. నాగేశ్వర్‌రావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ సివిల్ సప్లై డియంగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు కేతేపల్లి మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేతేపల్లి మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## భక్తి శ్రద్ధలతో అమావాస్య జాతర ప్రత్యేక పూజలు

**నార్కట్‌పల్లి, జూలై 6 (ప్రభాతవార్త**



ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా స్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజలు, లక్షపుష్పార్చన ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో ఉదయం నుండి నిత్య కైంకర్యాలు నిర్వహించిన అనంతరం సాయంకాలం ఆలయ మహామండపంలో స్వామి వారి లక్షపుష్పార్చన వేదమంత్రోచ్ఛరణల మధ్య భక్తిశ్రద్ధలతో శివపంచాక్షరి నామ స్మరణ మధ్య శుక్రవారం సాయంకాలం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## జియాలజీ అధ్యాపకుని మృతి పట్ల సంతాపం తెలిపిన వర్సిటీ అధికారులు

**నార్కట్‌పల్లి, జూలై 6 ప్రభాతవార్త**



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం జియాలజీ పూర్వ విభాగపు అధిపతి, వివిధ హోదాల్లో విశేషమైన సేవలందించిన అధ్యాపకులు పేర్ల వీరయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు.సుదీర్ఘ కాలం ఎన్జీ కళాశాలలో అధ్యాపకులు సేవలందించి రిటైర్మెంట్ అనంతరం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన జియాలజీ విభాగానికి అధిపతిగా వ్యవహరించిన ఆయన విశేషమైన పరిశోధన పరిజ్ఞానంతో జియాలజీ విభాగానికి బలమైన పునాతులు వేశారని వారి మృతి ఆ విభాగానికి తీరని లోటని వర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, జియాలజీ అధ్యాపకులు , పూర్వ విద్యార్థులు తదితరులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యానికి గురై పాడిగేదె మృతి

**నార్కట్‌పల్లి, జూలై 6 (ప్రభాతవార్త**



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని మాండ్ర గ్రామంలో చోటుచేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మాండ్ర గ్రామానికి చెందిన జక్కల యాదయ్య అనే రైతు తన పాడి గేదెను మెపుతుండగా వ్యవసాయ బావి వద్ద ఎలాంటి భద్రత లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కరెంటు తీగలు తగిలి అది మృతి చెందింది.తన జీవనాధారమయిన పాడి గేదె మరణించడంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా తనకు జరిగిన నష్టానికి అధికారులు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన

### -సూరబోయిన శ్రీనివాస్



**పెద్దఅడిశర్లపల్లి,జూలై6,ప్రభాతవార్త:** జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా గుడిపల్లి మండల కేంద్ర చెందిన సూరబోయిన శ్రీనివాస్‌ను శనివారం నాడు ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నా ఎన్నికకు సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు స్థానిక ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు,తోటి మిత్రులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు,ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటు ముదిరాజ్‌ల సమస్యల పరిష్కరం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు,

## రైతు కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

**నార్కట్‌పల్లి, జూలై 6 (ప్రభాతవార్త**



ఇటీవలి క్రిమిసంహారక మందు త్రాగి మృతిచెందిన మండలంలోని బాజకుంట గ్రామానికి చెందిన కొండూరు నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను శనివారం నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణా కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి తరాల బలరాం, మాజీ ఎంపిటిసిలు పావని శ్రీధర్, సావిత్రి కుమార స్వామి, మాజీ సర్పంచ్ సరిత రవీందర్ రెడ్డి, నాయకులు ఇమ్మయ్య, పుల్లెల వెంకట్ , నరేష్ పాల్గొన్నారు.

## అనుమానితంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**చౌటుప్పల్, జూలై 6 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద అనుమానాస్పదంగా యాక్టివా వాహనంపై తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో మక్కనోల్ల పవన్‌కుమార్(24), పటేల్‌నగర్, మల్కాజిగిరికి చెందిన వాడని తెలిపారు. మరో వ్యక్తి బరిగల శివకుమార్(23)గా తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక కత్తి, యాక్టివాలను స్వాదీనం చేసుకున్నారు. గతంలో పవన్‌కుమార్‌ను 2018లో దకాయిటి కేసులో సిసిఎస్ హైద్రాబాద్ సిటీ పోలీసులు అరెస్టు చేయగా, శివకుమార్‌ను మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేసినట్టు సిఐ అశోక్‌రెడ్డి తెలిపారు. వీరిపై ఆయుధాల చట్టంలో అరెస్టు చేసినట్లు తెలిపారు.

# సాంకేతిక లోపంతో నిలిచిన ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్

## ఇబ్బందులు పడిన ప్రయాణికులు

మిర్యాలగూడ, జూలై 6 ప్రభాతవార్త






మిర్యాలగూడ పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో శనివారం సాంకేతిక లోపంతో రైలు నిలిచిపోవడంతో దీంతో ప్రయాణికులు ఇబ్బందులుపడ్డారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్తున్న సింహపురి ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ మిర్యాలగూడ స్టేషన్‌లోకి రాగానేలగేజిబోగిలో సాంకేతిక లోపం ఏర్పడి రైలును నిలిపివేశారు. సుమారు గంటకు పైగా రైలు నిలిపివేసి సమస్యను గుర్తించి మరమ్మతులుచేశారు. అనంతరం రైలు బయలుదేరి సికింద్రాబాద్ వెళ్లింది. రైలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.

# ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్‌ల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

పెన్‌పహాడ్,6జులై,ప్రభాతవార్త:

మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతినుండి 8వ తరగతి వరకు మిగిలి ఉన్న ఖాళీల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ తీసుకోవడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ గుంజా ప్రమీల తెలిపారు.శనివారం ఆమె తెలిపిన వివరాల ప్రకారం 6వ తరగతిలో 20, 7వ తరగతిలో 10,8వ తరగతిలో 10ఖాళీలు ఉన్నాయని, వీటిని స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నింపడం జరుగుతుందని,ఆసక్తిగల విద్యార్థులు టిసి,స్టడీ కండక్ట్,ఆధార్ జీరాక్స్,2 పాస్ ఫోటోలతో పాఠశాల కార్యాలయంలో వీలైంత త్వరగా సంప్రదించాలని తెలిపారు.అదేవిదంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పరిమిత సీట్లు ఉన్నాయని,పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వెంటనే సంప్రదించాలని అన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నియోజకవర్గంలో అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

తిరుమలగిరి ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గని అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సెక్రటేరియట్‌లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గ్రామ పంచాయతీల రోడ్లు నిర్మాణం కొరకు 230 కోట్ల నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు సమర్పిస్తూ తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధిలో ముందుకు సాగేలా నిధులు మంజూరు చేయాలని ఆయన మంత్రిని కోరారు.

# పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 6 ప్రభాతవార్త




పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టాలని లేని ఎడల బిసి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని బిసి హక్కుల సాధన స మితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శనివారం పట్టణంలో జరిగిన బిసి నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనేక దశాబ్దాలుగా బిసిలు దామాషా ప్రకారం చట్టసభల్లో సీట్ల కోసం ఉద్యమిస్తుంటే కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభు త్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి తరహాలో బిసి అట్రాసిటి చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణనలో బిసి జనగణన చేపట్టాలని పంచాయితీరాజ్ వ్యవస్థలో రిజర్వేషన్లను 52 శాతం కు పెంచాలని డిమాండ్ చేశారు. రాజకీయ రిజర్వేషన్లలో కులగణన లేకపోవడం వలన బిసి కులాలకు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జ నాభా దామాషా పద్దతిలో సీట్లు కేటాయించి ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల ఉన్నతికి పాటు పడాలని వారు కోరారు. ఈ సమావేశంలో రావు ల సత్యం, జడ వెంకన్న, అమరారపు పున్నయ్య, కొట్టు లక్ష్మినారాయణబాబు, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేతలో నేరేడుచర్ల డీలర్లకు కీలకపాత్ర

## 22 టన్నుల రేషన్ బియ్యం పట్టివేతలో పోలీసుల అదుపులో నేరేడుచర్ల డీలర్లునేరేడుచర్లలో పాత నేరస్తుల బైండోవర్ ప్రత్యేక దృష్టి సారించిన పౌరసరఫరాలశాఖ అధికారులు మేడారం చౌక ధరల దుకాణంలో నిల్వలు తనిఖీలు చేసినడీటిసిఎస్



నేరేడుచర్ల జూలై 6 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో 22 టన్నుల బియ్యం పట్టుబడటంతో అందులో నేరేడుచర్ల డీలర్ల పాత్ర ఉండటంతో జిల్లా పౌరసరఫరాల అధికారులు అప్రమత్తమై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇప్పటి వరకు రేషన్ బియ్యం దందాలో డీలర్లు కాకుండా ఇతర వ్యక్తులు చేస్తుండగా వాడపల్లిలో పట్టుకున్న రేషన్ బియ్యంలో నేరుగా డీలర్ల పాత్ర ఉండటంతో చర్చనీయాంశమై అధికారులు అప్రమత్తమయ్యారు. నేరేడుచర్ల మండలంలోని ముగ్గురు రేషన్ డీలర్ల పాత్ర ఉందని తేలడంతో నేరేడుచర్ల మండలం చుట్టూ పిడిఎస్ బియ్యం ఉచ్చు బిగుస్తోంది. నేరేడుచర్ల మండలంలోని మేడారం డీలర్ కరణం పాండయ్యపై ఇప్పటి కేసు నమోదు చేయగా బక్కయ్యగూడెం, పెంచికల్‌దిన్న డీలర్లు కోన సత్యం, మిట్ట రాజేశ్వరిలను అదుపులోకి తీసుకొని దామరచర్ల పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలుస్తుంది. హుజూర్‌నగర్ పౌరసరఫరాల గోదాం నుండి నేరుగావాడపల్లి చెక్ పోస్టు దాటించి గుంటూరు జిల్లాలో రేషన్ బియ్యం విక్రయించేందుకు 22 టన్నులతో బయలుదేరిన లారీ దామరచర్ల మండలంవాడపల్లి పోలీసులకు చిక్కింది. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా మేడారం డీలర్ కరణం పాండయ్య పాత్ర బయటపడటంతో ఆయ నను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. అనంతరం మరో ఇద్దరు డీలర్ల పాత్ర ఉందని తేలడంతో విచారణ చేపట్టారు. మేడారం డీలర్ పాండయ్యకు స్టాక్ అలాట్ అయినప్పటికీ తీసుకురాలేదు. దీంతో విచారణకు వెళ్లిన పౌరసరఫరాల అధికారులు స్టాక్ లేదని నివేదిక ఇచ్చారు. దీంతో 22 టన్నుల బియ్యం ఎక్కడికి పోవాల్సిన బియ్యం ఎక్కడకు పోతున్నాయనే విషయంపై సూర్యాపేట జిల్లా పౌరసరఫరాల అధికారులు దృష్టిసారించినట్లు తెలిసింది. రేషన్ బియ్యం గత ప్రభుత్వ హాయంలో కూడా ఇదేవిధంగా విక్రయించినప్పటికీ బయటపడలేదు. దీంతో ఇపుడు పూర్తిస్థాయి నిఘా పెట్టడంతో దారి తప్పే బియ్యం బయటపడుతున్నాయి. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. విచారణ చేపడుతున్నాం..... ఈ విషయంపై పౌరసరఫరాల డిప్యూటి తహసిల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ 22 టన్నుల రేషన్ బియ్యం పట్టుబడిన విషయం తమకు సమాచారం పత్రికల ద్వారా తెలిసిందని మేడారం డీలర్ పాండయ్యకు సంబంధించిన స్టాక్ పరిశీలించాము. ఈనెల స్టాక్ తీసుకు రాలేదు. దీంతో అతను రేషన్ షాపులో స్టాక్ లేదని స్టాక్ లేకపోవడంతో సీజ్ చేయలేదని పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నాం. పోలీసు కేసు నమోదైనట్లు తెలిసి ందని, మాకు ఎఫ్ఐఆర్ అందింతే అతనిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. పెంచికల్‌దిన్న, బక్కయ్యగూడెం రేషన్ డీలర్లను అదుపులోకి తీసుకున్న విషయం తనకు తెలియదన్నారు.

నలుగురు బైండోవర్.....రేషన్ బియ్యం పట్టుబడటంతో నేరేడుచర్ల మండలంలో గతంలో పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి పట్టుబడ్డ నేరస్థులను నలుగురిని బైండోవర్‌చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ తెలిపారు. గతంలో 9 మందిని పిడిఎస్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నామని అందులో మిర్యాల గూడకు చెందిన మేఘవరపు కృష్ణ, పులగంబండతండాకు చెందిన బాణోతు నాగు, బానోతు ఉపేందర్, హుజూర్‌నగర్‌కు చెందిన కావలి ముసలిలను పిలిపించి నేరం చేయకుండా ఉండేందుకుగాను ముందస్తుగా తహసిల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# బిజెపి దళితమోర్చ జిల్లా అధ్యక్షులుగా పెరిక మునికుమార్

నియామకపత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ అర్బన్, జూలై 6,ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ దళితమోర్చ విభాగం జిల్లా అధ్యక్షులుగా పెరిక మునికుమార్‌ను నియమిసూ ్త బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈమేరకు నియామకపత్రాన్ని ఆయనకు అందజేశారు.ఈసందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్సాహవంతుడు యువకుడు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పని చేస్తూ తనకు ఊహ తెలిసిన దగ్గర నుండి పార్టీ జెండాను పట్టుకొని బిజెపి సిద్ధాంతాలను పాటిస్తున్న వ్యక్తి మునికుమార్ అని పేర్కొన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోతు అనునిత్యం ప్రజలతో మమేకమై.. పార్టీ కోసం జాతీయ భావంతో పనిచేసే నల్లగొండ పట్టణం పాతబస్తీకి చెందిన పెరిక మునికుమార్‌కి బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రాన్ని ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో అందించినట్లు తెలిపారు.పార్టీ కోసం పనిచేసేటువంటి ప్రతి సామాన్య కార్యకర్తను గుర్తించి బాధ్యతలు అప్పజెప్పుతూ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ఒక భారతీయ జనతా పార్టీలోనే సాధ్యమవుతుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఏబిసిడి వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల హామీ ఇవ్వడం అందరికీ తెలిసిన విషయం వర్గీకరణ విషయంలో పూర్తి పరిష్కారం చూపించే విధంగా చర్యలు



కేంద్ర ప్రభుత్వం తీసుకోబోతున్నట్టు సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కచ్చితంగా ఏబిసిడి వర్గీకరణ జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. దళిత సమస్యలను ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పరిష్కారం చూపించే విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా కార్యచరణ రూపొందించి బిజెపి ప్రజా పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చింత ముత్యాలురావు,రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమోని రాములు, దాయం భూపాల్‌రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి,గడ్డం మహేష్, పిండి పాపిరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రావేళ్ల కాషామ్మా, పట్టణ కార్యదర్శి కొండేటి భవాని, తార, శాంతి, స్వరూప్, ఏరుకొండ హరి దుర్గ సాయి పాల్గొన్నారు.

# జలశక్తి అభియాన్ పనులు పరిశీలించిన కేంద్ర బృందం

-గుడిపల్లి రైతు వేదిక వద్ద వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభం

-పనులు నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేసిన కేంద్ర జాయింట్ సెక్రటరీ దివాకర్ మహంతా,డిఆర్‌డిఓ నాగిరెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,జూలై06,ప్రభాతవార్త:

మండలంలో మహాత్మగాంధి జాతీయ ఉపాధీహామి పథకంలో జలశక్తి అభియాన్ క్రింద చేపట్టిన పనులను కేంద్ర జలశక్తి అభియాన్ జాయింట్ సెక్రటరీ దివాకర్ మహంతా,జిల్లా డిఆర్‌డిఓ నాగిరెడ్డి శనివారం నాడు ఉమ్మడి పిఏపల్లి మండలంలోని గుడిపల్లి గ్రామపంచాయతీలో జలశక్తి అభియాన్ పనులను పరిశీలించడం జరిగింది,జలశక్తి అభియాన్ పథకం క్రింద మండలంలో చేపట్టిన పనుల గురించి ఏపివో శ్రీనివాస్ కేంద్ర బృందానికి వివరించారు,గుడిపల్లి గ్రామంలోని రైతు వేధిక వద్ద మొక్కలను నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు,అనంతరం గ్రామంలో జలశక్తి అభియాన్‌లో చేపట్టిన పనులు రైతులకు సంబందించిన బత్తాయి చెట్లు పెంపకం,వన నర్సరీలు,రోడ్లుకు ఇరువైపుల నాటిన మొక్కలను పరిశీలించి వారు సంతృప్తిని వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడతూ జలశక్తి అభియాన్ పథకం క్రింద నీటి నిల్వలకు సంబందించిన పనులను మండలంలో ఎక్కువగా చేపట్టి భూగర్భ జలాలను పెంపోందించాలని అన్నారు,కురిసిన ప్రతి నీటిబొట్టును భూమిలో ఇంకింపజేయాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం జలశక్తి పథకం



తీసుకవచ్చిందని అన్నారు,ఈ పథకం క్రింద చేయవలసిన పనులు నీటి నిల్వ కట్టడాలు,చెక్ డ్యాములు,ఊట కుంటలు,ఫిష్‌పాండ్స్ ,అమృథ్ సరోవర్, డిసిల్టింగ్, మ్యాజిక్ సోక్ పిట్లు,కమ్యూనిటి పిట్లు వంటి పనులను ప్రజలకు అవగాహన కల్పించి చేపట్టాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్.చంద్రమౌళి, దేవరకొండ క్లస్టర్ ఏపిడి బాలకృష్ణ,ఎంపివో వెంకన్న,ఎపివో శ్రీనివాస్ ఈసీ, నాగేంద్రచారి, క్లస్టర్ టిఏ,జహీర్, టిఏలు గిరిబాబు, దశరథరెడ్డి, అలివేలు, వెలుగు సీసీలు ఇద్దయ్య,అంజయ్య,పంచాయతీ కార్యదర్శి వడ్త్య నవీన్,రామచెంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి,అనిత తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్

ః మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సలహాదారులు



**హాలియా, ప్రభాతవార్త. జులై 6ః** దేశ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ అని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షులు నకిరేకంటి సైదులుమాదిగ అధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఉన్న అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాజకీయ వేత్త సంఘ సంస్కర్త విద్యాభివృద్ధికి కృషి చేసిన మహానీయుడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ సలహాదారులు పిల్లి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, తక్కెళ్లపల్లి సైదులు, ప్రసాద్‌నాయక్, జూపల్లి శ్రీనివాస్, గడ్డం రమణ య్య, చెరుపల్లి ముత్యాలు, బాబుద్దీన్, రంజిత్, కందుల మదన్‌రెడ్డి, రామలింగయ్య, సింగారపు నగేష్, విగ్నేష్, జీవన్,యాకోబు,పాల్గొన్నారు.

# భారత న్యాయ చట్టాలపై అవగాహన

ప్రభాతవార్త, సూర్యాపేట:



మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం వారు జిల్లా సంక్షేమ శాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా సంస్థతో కలిసి స్థానిక సూర్యాపేట పట్టణంలో గల వికాస్ ఫార్మసీ కళాశాల నందు నూతన భారత న్యాయ చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా సివిల్ జడ్జి, ఛీఫ్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అండ్ జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ శ్రీవాణి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కే.సురేష్ పాల్గొన్నారు. సెక్రటరీ శ్రీవాణి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. భారతీయ న్యాయ సంహిత గురించి అవగాహన కల్పిస్తూ మహిళలకు ఉచిత న్యాయ సహాయం, మహిళలకు పోలీస్ స్టేషన్‌కి వెళ్లకుండా ఇంటి నుండే ఇమెయిల్, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలాఇపారు. కొత్త చట్టలలో శిక్షలు, జరిమానాలా పరిధి పంచిన వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సత్యనారాయణ పిలేప్ల, బొల్లెద్దు వెంకటరత్నం, పి.వాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సీడపీఓలు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, షీ టీమ్, డీసీపీయూ సిబ్బంది, సఖి సిబ్బంది భరోసా సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉషారాణి హోటల్ యాజమానిపై దాడి : నిందితుల అరెస్ట్: రిమాండ్

-వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున



**మిర్యాలగూడ, జూలై 6 ప్రభాతవార్త** అల్పాహారం తయారు కావడానికి కాస్త సమయం పడుతుందని హోటల్ యాజమాని చెప్పడంతో మద్యం మత్తులోఉన్న దుండగులు అతనిపై దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడడంతో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు మిర్యాలగూడ టూటౌన్ సిఐ పి.నాగార్జున తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాగేళ్ల సురేష్, ఇలుగు ఏడుకొండలు, దామర రాంబాబులు మద్యం మత్తులో శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4గంటల ప్రాంతంలో మిర్యాలగూడ బైపాస్‌లోని ఉషారాణి హోటల్‌కు పరోట తినేందుకు వెళ్లారు. హోటల్ యాజమాని వెంకటేశ్వర్‌రావు అలియాస్ వెంకన్న తాము హోటల్ ఇప్పుడే తీశామని, టిఫిన్ తయారు కావడానికి కాస్త సమయం పడుతుందని చెప్పడంతో అగ్రహించిన నిందితులు తమకు ఇప్పుడే టిఫిన్ కావాల్సిందేనని వెంకటేశ్వర్‌రావుతో ఘర్షణకు దిగడమే కాక కూరగాయలు కోసే కత్తితో దాడి చేయడంతో తలకు తీవ్రంగా గాయాలయ్యాయని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు నిందితులపై హత్యాయత్నం కేసు నమోదుచేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. 24గంటల్లో నిందితులను పట్టుకోవడంలో చొరవ చూపిన ఎస్ఐలు కృష్ణయ్య, రాంబాబు, కానిస్టేబుళ్లు బాలకృష్ణ, కళ్యాణ్, రామకృష్ణ, షేక్.అక్బర్‌లను సిఐ అభినందించారు.

# ప్రైవేట్ పాఠశాలలపై హైకోర్డులో కేసు

చింతపల్లి,6జులై,ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై హైకోర్టులో కేసు వేస్తున్నట్లు గుర్రం వెంకటరమణ అడ్వకేట్ తెలిపారు.చింతపల్లి మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యాహక్కు చట్టం నిబంధనలు యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయని తెలిపారు.1నుండి 5వ తరగతి వరకు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ రైపొందించిన సిలబస్ కాకుండా వారి ఇష్టం వచ్చిన రీతిలో పాఠ్య పుస్తకాలు ,ప్రైవేట్ పబ్లికేషన్ వి వాడుతున్నారని, ఈ విషయంలో పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు.జువైనల్ జస్టిస్ ఆక్ట్ కింద ఆయా స్కూల్స్‌పై హైకోర్డులో కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అన్ ట్రైన్డ్ టీచర్స్‌చే బోధన చేయిస్తున్నారని ,ప్రీ ప్రైమరీ తరగతులు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లు ,పర్యవేక్షణ చేయాల్సి అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని,దీంతో మండలంలో 10 ప్రాథమి పాఠశాలలు మూత పడ్డాయని ఇంకా కొన్ని మూసివేతకు దగ్గరలో ఉన్నాయన్నాని అన్నారు.

# ఐఐఐటీలో మణిపూర్ ఫలితాల్లో టైం పాఠశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

**హాలియా, ప్రభాతవార్త. జులై 6ః** ఐఐఐటీ బాసరలో హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలకు చెందిన జటావత్ భ్యాగలక్ష్మి ఉత్తమ ప్రతిభను కనబరిచి సీట్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఐఐఐటీలో సీట్ సాధించడంతో విద్యార్థిని భాగ్యలక్ష్మిను పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి అద్భుతమైన విజయాలు సాధించడం పాఠశాలలో అందించే నాణ్యమైన విద్యకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల అర్సీవోను తక్షణమే సస్పెండ్ చేయాలి

## -పలు సంఘాల నాయకులు డిమాండ్



**మిర్యాలగూడ, జూలై 6 ప్రభాతవార్త**

విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సూర్యాపేట జిల్లా సాంఘీక సంక్షేమ గురుకులాల అర్‌సిఓని తక్షణమే సస్పెండ్ చేయాలనిఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థి సంఘాల అధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన అయా సంఘాల బాధ్యులు మాట్లాడారు. బాలెంల ఎస్సీ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల విద్యార్థులను ప్రిన్సిపల్ కేరట కర్‌లు ఇబ్బందులకు గురి చేస్తున్న విషయాన్నిఅర్సీఓ దృష్టికి తీసు కెళ్లినప్పటికీ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా ప్రిన్సిపల్‌కే మద్దతు పలకడం పట్ల అగ్రహం వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడిజీడయ్యయాదవ్, మాలమహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధానకార్యదర్శి సురేష్, ఎంఐఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, వీహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులుపాల్వాయి సుధాకర్, గిరిజన నాయకులు రవినాయక్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరుతో మొక్క నాటి సంరక్షించాలి





**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 6 ప్రభాతవార్త**

సమాజంలో ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరు మీద ఒక మొక్కను నాటి ఆ మొక్కను సంరక్షించే బాధ్యత చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం 1, 2 ఆధ్వర్యంలో నిర్వహించిన ఏక్‌పేడ్ మాకే నామ్ అభియోనస్ కార్యక్రమంలో భాగంగా హరితహారం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా కమీషనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడకు, సమాజ ప్రగతికి చెట్లే ఆధారం అన్నారు. మొక్కలు నాటడం ద్వారా వాతా వరణ కాలుష్యం తగ్గడంతోపాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. జనాభా పెరిగినంతగా వృక్షాలు కూడా పెరిగితే ప్రకృతి సమతుల్యత ఉంటుందని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్.శ్రీనివాసరావు,అధ్యాపకులు సైదిరెడ్డి, డాక్టర్ నగేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు లేకుండా ఎంబి కాలువ పనులు

## కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 6 ప్రభాతవార్త**



ఎన్ఎస్పీ ఎంబి కాలువ పనులు నాణ్యత ప్రమాణాలు లేకుండా చేస్తున్నారని ఓయు జెఏసి నాయకులు సోమగాని నరేందర్‌గౌడ్, ప్రజా కళాకా రుడు బాదె నర్సయ్యలు అన్నారు. శనివారం ఎన్ఎస్పీ కాలువ 13వ బ్లాక్ నిర్మాణంలో నాణ్యత లేవంటూ ఆర్డీవో శ్రీనివాసులుకు వినతి పత్రా న్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్పీ కాలువ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లేకుండా ఇసుకకు బదులు ఎర్ర ఇ సుకను, క్రషర్ మిల్లుల డస్ట్‌తోపాటు సిమెంట్ వంద శాతం వాడాల్సి ఉండగా కేవలం 20శాతం మాత్రమే వాడుతున్నారన్నారు. నాణ్యత లేకు ండా పనులు చేయడం వలన కాలువలు త్వరగా శిధిలావస్థకు చేరతాయని ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఆరోపించారు. సబ్ కాంట్రా క్ట్ పొందిన కాంట్రాక్టర్లు కాలువ ఆధునీకీకరణ పనుల నాణ్యత గాలికొదిలి కమీషన్ల కోసం కక్కుర్తి పడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్, అ ధికారులు కుమ్మక్కై నాణ్యత లేకుండా ఎన్ఎస్పీ కాలువ నిర్మాణం చేపట్టి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని దీనివల్ల కింది పొలాలకు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. అధికారులు నిర్మాణం జరిగిన సైట్ అడుగు భాగంనుండి శాంపిల్‌ను సేకరించి నాణ్యత పరీక్షలు చేయించాలని నాణ్యత లోపించినట్లు రుజువైతే సంబంధిత కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సోమయ్య, రాములు తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూరు పురపాలక కేంద్రంలోని కొండగడప గ్రామానికి చెందిన ఎర్రవల్లి మైసమ్మ ఇటీవల మృతి చెందడంతో శనివారం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ 4వ వార్డు కౌన్సిలర్ ఎర్రవెల్లి మల్లమ్మ యాదయ్య 50 కిలోల సన్నబియ్యాన్ని అందజేశారు. మైసమ్మ కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి కిరణ్, ఎర్రబెల్లి మధు, ఎర్రవెల్లి రామ్, ఎర్రవెల్లి శైలత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద శనివారం బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య ఆధ్వర్యంలో భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రిజిస్ట్రేషన్ ఆఫీస్ పక్కన గల క్రీడా మైదానములో చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రెడ్ క్రాస్ లక్ష్మీ నరసింహా రెడ్డి, బీజేపీ జిల్లా కోశాధికారి సోమనర్సయ్య, జిల్లా నాయకులు నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, జితేందర్ రెడ్డి,మల్లేష్, ఆ శీను, నాయకులు గుదే మధుసూదన్ యాదవ్, తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు.

**మిర్యాలగూడ వార్త**

## సాయిదత్త పీఠాధిపతి వర్ధంతి

**మిర్యాలగూడ, జూలై 6 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణ సమీపంలోని రైల్వేకాలనీ శ్రీసాయిదత్త అశ్రమంలో శనివారం దివంగతే ఠాధిపతి శ్రీకాకాని ఈశ్వరమ్మ మాతాజీవర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మాతాజీ విగ్రహానికి భక్తులు పంచామృత అభిషేకాలు జరిపి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అలయ అధ్యక్ష, కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య, జన్నాధరావు,జానకీరాముడు, పద్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ఫుల్ వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు

**శాలిగౌరారం ప్రభాతవార్త:**

శాలిగౌరారం మండలంలో ట్రాక్టర్ల యాజమాన్యులు, డ్రైవర్లు వరి పొలాల దున్నకాల సీజన్ మొదలవడంతో ఇష్టానుసారంగా ప్రధాన రహదారులపై ఫుల్ వీల్స్ నడపడం వల్ల రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని శాలిగౌరారం ఎస్ఐ వాసా ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఫుల్ వీల్స్‌తో రోడ్లపై వెళ్లే ట్రాక్టర్లను అక్కడికక్కడే సీజ్ చేయడంతో పాటు లైసెన్స్‌ను రద్దు చేసి కేసు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రోడ్లపై ఫుల్ వీల్స్ వెళ్లడంతో రోడ్లు గుంతల మయంగా మారి, వర్షాకాలంలో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, ట్రాక్టర్ డ్రైవర్లకు, యాజమాన్యులకు సూచించారు.

## బాబుజగ్జీవన్‌రామ్‌కు బీఆర్ఎస్ఎస్ ఘననివాళి

**మోత్కూర్ ప్రభాతవార్త:**




మోత్కూర్‌లో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు కోమటి జనార్ధన్, ఎడ్ల శ్రీనివాస్, బోడ బాబురావు, రెవెల్లి రవి ప్రసాద్, పోచం ప్రవీణ్, బాలెంల దుర్గయ్య, దొంతోజు సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో రక్తదాన శిభిరం

**- వాసవి,వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

*గరిడేపల్లి,జూలై 6 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లిలో వాసవి,వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో కోదాడుకు చెందిన రెడ్‌క్రాస్ సొసైటి సహకారంతో శనివారం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన 18మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదాన శిభిరంలో పాల్గొని తమ రక్తాన్ని అందించారు. స్థానిక యూనియన్ రక్త పరీక్ష కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిభిరంలో పాల్గొన్న యువకులకు వాసవిక్లబ్,వనితక్లబ్ వారు పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. ఈసందర్భంగా మండల వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ మాట్లాడుతు రక్తదానం చేసి ప్రాణదాతలు



కావాలని కోరారు. శిభిరానికి వచ్చి రక్తదాన శిభిరంలో పాల్గొన్న యువకులను ఆయన అభినందించారు. రెడ్‌క్రాస్ సహకారంతో సేకరించిన రక్తం ఆపదలో ఉన్న రోగికి ఉపయోగించి అతని ప్రాణాన్ని రక్షించే అవకాశం రక్తదానం చేసిన వారికి దక్కుతుందన్నారు. ఈశిభిరానికి సహకరించిన యూనియన్ రక్త పరీక్ష కేంద్రం నిర్వాహకులు బొమ్మగాని సాయిగౌడ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాసవి,వనితక్లబ్‌ల ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు గ్లాసులు పంపిణి చేశారు. దీంతో పాటు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్‌స్టేషన్‌కు 7వేల రూపాలయల విలువ గల గేటును బహుకరించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జిల్లా సెక్రటరీ వేణుమాదవ్, జోన్ ఛైర్మన్‌లు కొత్త లక్ష్మణ్,వీరవెల్లి శ్రీలత, రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ ఐపిసి పబ్బా గీత,రెడ్‌క్రాస్ జిల్లా కమిటి సభ్యులు కొమరవెల్లి రంగారావు,ఐపిసిలు మిట్టపల్లి విజయ్‌భాస్కర్, గరిణె శ్రీనివాసరావు, జగిని ప్రసాద్, ఇమ్మడి సతీష్,కౌన్సిలర్ సామా రంగారావు, వెంపటి ప్రసాద్, రమేష్,శ్రీనివాస్, ఉప్పల విద్యాసాగర్, వనితాక్లబ్ కోశాధికారి గెల్లి పుష్పలత,కార్యదర్శి ఇలింద్ర కల్పన, యూనియన్ ల్యాబ్ నిర్వాహకులు బొమ్మగాని సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ప్రత్యేక అధికారుల పాలన షురూ

*హుజూర్‌నగర్(గరిడేపల్లి) జూలై 6 ప్రభాతవార్త*



నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రత్యేక అధికారుల పాలన షురూ అయ్యింది. ఈనెల 3న ఎంపిపిల పదవి కాలం ముగియటంతో ప్రభుత్వం అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం విదితమే గత మూడు రోజులుగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రత్యేక అధికారులు విధుల్లో చేరారు.నియోజవకవర్గంలోని ఏడు మండలాల్లో ఇప్పటివరకు ఎంపిపి పోషించిన పాత్రను ఇక ప్రత్యేక అధికారులు నిర్వహించనున్నారు. ఆయా మండలాల్లో జరిగే అభివృద్ధి పనుల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు చేపట్టనున్నారు. నియోజకవర్గంలోని మేళ్లచెరువుకు ఎస్.పద్మ, చింతలపాలెంకు వైఎస్ ఆర్ రెడ్డి, గరిడేపల్లికి బి.శ్యాంసుందర్ ప్రసాద్, హుజుర్‌నగర్ వి.శ్రీనివాసులు, పాలకవీడు కె.శంకర్, నేరేడుచర్లకు మోహన్‌బాబు, మఠంపల్లి మండలానికి పి.సంధ్యారాణిలు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు తీసుకున్నారు. ఈఅధికారులంతా సోమవారం నుంచి పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వహించనున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డుల పరిశీలన

*నూతనకల్,6జులై,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని స్టాక్ పొజీషన్ రికార్డులను డిఐఓ పెండెం వెంకటరమణ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు వ్యాధి నిరోధక కార్యక్రమానికి సంబందించిన మందులను ఏ విదంగా భద్రపరుస్తున్నారనే విధానం,స్టాక్ పొజీషన్,రికార్డులను పరిశీలించి తగు సలహాలు సూచనలు ఇచ్చారు.వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కీసర అశ్రిత,పిహెచ్ఎన్ తారమ్మ, ఫార్మసిస్టు అనూహ,స్టాఫ్ నర్స్ సునీత,తదితరులు పాల్గొన్నారు.



## అనాథాశ్రమంలో అన్నదానం

*నూతనకల్,6జులై,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దిర్శనపల్లి ఎక్స్ రోడ్‌లోని సాయి సిద్దార్థ ఫంక్షన్ హాల్ యజమానురాలు లింగాల స్వరూప తన కుమారుడు సాయి సిద్దార్థ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ అనాథ,వృధ్దుల,వికలాంగుల ఆశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తన కుమారుని జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడిచర్ల నరేష్, అనంతుల వెంకన్న,శ్రీకాంత్,కావ్య,పింకి,సాయి,మోజేష్, ఆశ్రమ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

*నూతనకల్,6జులై,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో గత నెలలో బోరు వివాదం జరుగగా, ఆ విషయంలో నమోదైన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపై శనివారం సూర్యాపేట డిఎస్పీ రవి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో జరిగిన బోరు వివాదంలో ఘర్షణ కారణంగా బత్తుల విజయలక్ష్మి ఫిర్యాదు చేయగా, బిక్కి అనసూయపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడంతో విచారణ నిమిత్తం వచ్చినట్లు ,కేసు విషయాలను పరిశీలించినట్లు వారు తెలిపారు.వారి వెంట ఎస్ఐ జూకూరు సైదులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.




## గరిడేపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి నిందితుడు పరార్

*గరిడేపల్లి,జూలై 6 ప్రభాతవార్త*

గరిడేపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి శనివారం ఒక నిందితుడు పరారయ్యారు. మండలంలో ఇటివల పంట పొలాల వద్ద విద్యుత్ మోటార్ల దొంగతనాలు అధికమయ్యాయి. దీంతో పోలీసులు గస్తీ ముమ్మరం చేశారు.ఈనేపథ్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు నిందితులను స్టేషన్‌కు పట్టుకొచ్చారు.ఇంకా విచారణ చేయకముందే వారిలో ఒకరు మూత్రానికి వెళ్తున్నట్లు చెప్పి పరారయినట్లు తెలిసింది. పరారయిన వ్యక్తికోసం పోలీసలు గాలిస్తున్నట్లు సమాచారం.

## కట్టవారిగూడెం కల నెరవేరింది

**- ఎంపిటిసి సందీప్ చొరవతో విద్యుత్ సౌకర్యం**

*గరిడేపల్లి,జూలై 6 ప్రభాతవార్త*



మండలంలోని కట్టవారిగూడెం(పాతగూడెం) కాలనీ వాసుల కల నెరవేరింది. కొన్ని ఏళ్లగా ఎదురుచూస్తున్న పాతగూడెం ఎస్సీ కాలనీ వాసులకు విద్యుత్ సౌకర్యం శనివారం ఏర్పాటు చేశారు. రాయినిగూడెం తాజామాజి ఎంపిటిసి బాల్దూరి సందీప్ చొరవతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో ఎస్సీ కాలనీలో విద్యుత్ సౌకర్యం కల్పించారు. దీనిలో భాగంగా విద్యుత్ సిబ్బంది కాలనీలో విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన ఎంపిటిసి బాల్దూరి సందీప్‌ను ఎస్సీకాలనీ వాసులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, మాజి ఉపసర్పంచు గందె ఉపేందర్‌రావు, వార్డు సభ్యులు మీసాల రోజా,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

*గరిడేపల్లి జూలై 6 ప్రభాతవార్త*

మండలంలోని కీతవా రి గూడెంలో ఉన్న రాయినిగూడెం సహకారసంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకరా దిన ోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈస ందర్భంగా కీతవా రిగూడెంలోని సహకార సంఘం కార్యాలయం వద్ద సంఘం ఛైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ జెండా ఆవిష్కరి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులకు ఎంతో చూయూత అందించే సహకార సంఘాలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు ఎంతో ప్రయోజనాలను చేకూర్చే సహకార సంఘాల అభివృద్ధికోసం రైతులంతా కృషి చేయాలని కోరారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని జరుపుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డైరక్టర్లు బానోతు సైదులు, మంగళగిరి కృష్ణ, పెమ్మగాని వెంకటేశ్వర్లు, దాసరి నర్సమ్మ, సెక్రటరీ నిడిగొండ కనకయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గుండాల మండలానికి సాగునీరు అందించాలి

## -సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్

భువనగిరి ప్రభాతవార్త:

నవాపేట రిజర్వాయర్ నుండి గుండాల మండలానికి సాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పోరుయాత్రలో భాగంగా గుండాల మండలంలోని సాగునీటి కాలువలను సీపీఎం జిల్లా ప్రతినిధుల బృందం పరిశీలించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. దశాబ్దాలుగా గుండాల మండల వెనుకబాటుకు పాలకవర్గాలే ప్రధాన కారణమని విమర్శించారు. అందుకే గత పాలకులకు ప్రజలు గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరాయాత్ర చేపట్టామని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు గ్రామ, మండల స్థాయిలో పోరాట, ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, రైతు సంఘం జిల్లా నాయకులు పైల్ల యాదిరెడ్డి, మండల కార్యదర్శి మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, ఎండి.ఖలీల్, బాలయ్య, లింగయ్య, యాకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామ వాస్తవ్యురాలు ఆర్.చంద్రకళ, పాముకుంట గ్రామ వాస్తవ్యుడు మల్లయ్యలకి శనివారం సీఎంఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యువజన విభాగ మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్, రఘనాధపురం అధ్యక్షులు రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో నారీశక్తి మహిళల సామూహిక పారాయణం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పుల అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాళ్ల పద్మ, పెంట రజిత భాయి, ర్యాపాక భాగ్యలక్ష్మి, చామకూర అరుణ, అనిత, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ, ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.

## రాజాపేట మండల స్పెషల్ ఆఫీసర్‌గా సునంద

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారిని సునంద నియమితులయ్యారు. ఎంపీపీ, జెడ్పిటీసీ, ఎంపీటీసీల పదవి కాలం ముగియ్యడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టగా రాజాపేట మండలానికి సునంద నియమితులయ్యారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలో మొత్తం 40 చెక్కులను పంపిణీ చేశారు. ఆలేరు మండలంలో 14, ఆత్మకూరు మండలంలో 2, యాదగిరిగుట్ట మండలంలో 5, గుండాల మండలంలో 5, బొమ్మలరామారం మండలంలో 2, రాజాపేట మండలంలో 2, తుర్కపల్లి మండలంలో 5, మోటకొండూర్ మండలంలో 5 చెక్కులను పంపిణీ చేశారు.

## పదోన్నతి పొందిన ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్‌కు సన్మానం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి దేవస్థానంలో పనిచేస్తున్న తాళ్ల శ్రీనివాస్ రెడ్డి ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐ ప్రమోషన్ వచ్చిన సందర్భంగా శ్రీనివాస్ రెడ్డికి యాదాద్రి టెంపుల్ హోంగార్డ్స్ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేషగిరిరావు, ఎస్ఐ అనిల్, హోంగార్డ్స్ సత్యం భాస్కర్, నవీన్, మధు, సావిత్రి రాజు, స్వప్న నరసింహ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి ఉపప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా శనివారం రాజాపేట నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాంగళ్ళ శ్రీనివాస్, ఊట్కూరు అశోక్ గౌడ్, నెమిల మహేందర్ గౌడ్, చిగుల్ల బీరయ్య, చెల్మలపల్లి లక్ష్మణ్, కోయ జాన్, కోయ ఉపేందర్, రాంగళ్ళ బాబు, కోయ కనకయ్య, సిరిపంగ లక్ష్మణ్, కోయ నాగార్జున, పెద్దోళ్ళ మల్లేష్, దప్పు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ఆలేరు ప్రభాతవార్త:



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదగిరిగుట్ట ఎమ్మెల్యే నివాసంలో ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగామ ఉపేంరద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, ఆలేరు ఒకటో కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ గుత్తా శమంతా రెడ్డి, వల్లెపు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షునిగా ఖుర్షీద్ పాషా

ఆలేరు ప్రభాతవార్త:



టీయుడబ్ల్యూజే(ఐజేయూ) మండల అధ్యక్షునిగా మహమ్మద్ ఖుర్షీద్ పాషా, మండల ప్రధాన కార్యదర్శిగా ముల్లెక్కల రవికుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఆలేరులో జరిగిన ఆ సంఘ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షునిగా పోతుగంటి సంపత్ కుమార్, సహాయ కార్యదర్శిగా జూకంటి బాబు, కోశాధికారిగా కోరుటూరి ఉపేందర్‌లు ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యంబ నర్సింహులు, పోతాంశెట్టి కరుణాకర్‌లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా, మండల కమిటీ సభ్యులు మాధవరెడ్డి, తోట మల్లయ్య, విశ్వనాధం, మల్లేశం, జహంగీర్, శంకర్, ఉపేందర్, సిదార్ధ, మహేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామ వాస్తవ్యురాలు ఆర్.చంద్రకళ, పాముకుంట గ్రామ వాస్తవ్యుడు మల్లయ్యలకి శనివారం సీఎంఆర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యువజన విభాగ మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్, రఘనాధపురం అధ్యక్షులు రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ నాయకులకు కాదు ప్రజా నాయకులకు గుర్తింపు

## తాజా మాజీ జడ్పిటిసి, ఎంపిపి పాలకవర్గానికి ఘన సన్మానం

నేరేడుచర్ల జూలై 6 ప్రభాతవార్త




ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులుగా కాకుండా ప్రజా నాయకులుగా సేవలందించినపుడు చిరస్థాయిగా ప్రజల్లో గుర్తింపు ఉంటుందని తాజా మాజీ జడ్పిటిసి రాపోలు నర్సయ్య, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షంలు అన్నారు. శనివారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో పదవీకాలం పూర్తి చేసుకున్న జడ్పిటిసి, ఎంపిపి, మండల పరిషత్ పాలకవర్గానికి ఎండివో సోమసుందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వీడ్కోలు ఆత్మీయ సన్మానసభలో మాట్లాడుతూ సమర్దవంతమైన ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు. జిల్లాలో నేరేడుచర్ల మండలాన్ని ముందంజలో ఉంచి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేశామన్నారు. పదవీకాలం పూర్తయినప్పటికీ అధికారులతో, ప్రజలతో



మమేకమై కలిసి ఉంటామని అన్నారు. పదవులు ముఖ్యం కాదని ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రజలమన్ననలు అందుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడానికి సహకరించిన మండల పరిషత్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పెంచికల్‌దిన్న తాజా మాజీ ఎంపిటిసి యల్లబోయిన లింగయ్య యాద వ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంపిటిసిలకు నిధులు, విధులు, బాధ్యతలు లేకుండా చేసి ఈ పదవులను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిలను మండల పరిషత్ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఉపాది హామీ సిబ్బంది, మహిళ సమాఖ్య సిబ్బంది పూలమాలలతో, శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, ఇంఛార్జ్ ఎంపివో వెంకటరెడ్డి, ఏటీఎం నాగేందర్, ఏపివో శేఖర్, ఏఈ మధు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ప్రవీణ్, కోటి, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

## బిజెపి నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల జూలై 6 ప్రభాతవార్త

అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిజెపి ఇంఛార్జ్ శ్రీలతారెడ్డి కోరారు. శనివారంస్థానిక బిజెపి కార్యాలయంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి పర్యావరణ పరిరక్షణ కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన అమ్మ పేరుతో ఒక మొక్క అనే ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలునాటిన అనంతరం మాట్లాడుతూ వృక్షోరక్షిత రక్షితః అన్నట్లుగా ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని, ప్రస్తుతం ఉన్న చెట్లను కాపాడటం అందరి బాధ్యత అని అన్నారు. ఉన్న చెట్లను కాపాడుకోకపోతే భావితరాలకు సరైన భవిష్యత్‌ను అందించలేమని మానవాళికి విలువైనఆక్సిజన్ మనం చెట్ల నుండి ఉచితంగా పొందుతున్నందున ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సి ల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు



సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పార్ధనబోయిన విజయ్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు అంబటి లెనిన్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు కొణతం నాగిరెడ్డి, దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, చింతకుంట్ల రాజేష్‌రెడ్డి, నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, తాళ్ల నరేందర్‌రెడ్డి, కాల్వ సైదులు, నాగయ్య, కాంపెల్లి నారాయణరెడ్డి, పుల్లెంల సతీష్, కటికం వినోద్, చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలునాటి పర్యావరణాన్ని కాపాడాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 6 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరికి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల ప రిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంచాయితీ కార్యదర్శి గిరిజాకుమారితో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడం వలన కాలుష్యం తగ్గడంతోపాటు వర్షాలు కూడా సమృద్ధిగా కురుస్తాయన్నారు. మొక్కలను నాటడంతోపాటు వాటి సంరక్షణ కూడా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ, ఎరగాని భిక్షం, గడ్డం నాగయ్య, ఎరగాని నర్సింహారావు, ఎరగాని గురవయ్య, సైదులు, నాగరాజు, మట్టపల్లి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రావూరి నర్సింహారావు మృతి తీరని లోటు

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 6 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండల పరిదిలోని లింగగిరి గ్రామానికి చెందిన కామ్రేడ్ రావూరి నర్సింహారావు శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్‌లు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన పార్ధివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింహారావు లింగగిరి గ్రామంలో కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక భూమి పోషించారన్నారు. నేతాజీ యువజన సంఘం ఏర్పాటు చేసి గ్రామంలో రాత్రి బడులు నిర్వహించి



గ్రామీణ ప్రజలకు విద్య నేర్పించిన ఆయన కృషి ఎనలేనిదన్నారు. నర్సింహారావు మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మట్టయ్య, సీఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు, శీలం శ్రీను, ఎల్లంశెట్టి వీరస్వామి, తంగెళ్ల వెంకటచంద్ర, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, నర్సింహాచారి, గోపరాజు, శ్రీనివాస్, ు గోపి పాల్గొన్నారు.




# అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

మేళ్లచెరువు జూలై 6 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం జరిగిన సిపిఎం, సిఐటియు మండల స్థాయి సమావేశంలో జిల్లా బాద్యులు వట్టెపు సైదులు మా ట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, ఒంటరి మహిళ పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని, నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. సుమారు 15 సంవత్సరాల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వక ఉన్న రేషన్ కార్డులలో కో డళ్లు, మనవళ్లు, మనవరాళ్ల పేర్లు చేర్చక ప్రజలంతా అనేక ఇబ్బందులకు, అసౌకర్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ మండల అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో అన్ని గ్రామాల నాయకులు, నిరుపేద కుటుంబాలు, కార్మిక కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# మురికి నీటిని తొలగించి దోమలను నివారించాలి

మేళ్లచెరువు జూలై 6 ప్రభాతవార్త

స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్ మాట్లాడుతూ గ్రామపంచాయితీ సి బ్బంది ప్రత్యేక శ్రద్ధతో గ్రామంలోని మురికి కాలువల్లో, గుంతల్లో అనేక చోట్ల నిల్వ ఉన్న మురికి నీటిని వెంటనే తొలగించి దోమలను నివారించాలని కోరారు. తమ తమ ఇండ్లలో, ఇంటి పరిసరాల్లో మురికి నీరు తొలగించేందుకు గ్రామ ప్రజలనుకూడా ప్రోత్సహించి వారి సహకారంతో గ్రామంలో దోమలను నివారించాలని అన్నారు. గ్రామాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, ఇంకా అనేక వ్యాధులకు గురవుతున్నందున ప్రత్యేక శ్రద్ధతో తాగునీటి సరఫరా పైపులను పరిశీలించి లీకేజీ పైపుల ద్వారా కలుషితం అయితున్న తాగునీటిని నివా రించేందుకు వెంటనే లీకేజీ పైపుల మరమ్మతులు చేపట్టాలని, మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా పరిశుభ్రపరచాలని, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామపంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవల ఉత్సవం

మేళ్లచెరువు జూలై 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవల ఉత్సవం, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అబిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో నరగిరినాదుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

పెన్‌పహాడ్,6జులై,ప్రభాతవార్త:



మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండా గ్రామానికి చెందిన ధరావత్ నరేష్ కుమారుడి పుట్టినరోజు వేడుకలకు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, మాజి మార్కెటన చైర్మన్ తూముల భుజంగరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశవులు, నాయకులు దొంగరి సైదులు, ధరావత్ రవీందర్, నూనవతు మంచా, నునవత్ రమేష్, శంకర్ రాథోడ్, నునావత్ జగన్, బొల్లేపల్లి ఉదయ్, దరావత్ మోత్య ,రవీందర్, బీమ్లా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులంలో సీట్లు పెంచాలని వినతి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

బీసీ గురుకులాలలో సీట్లు పెంచాలని కోరుతూ మహాత్మా జ్యోతిభా పూలే గురుకులాల ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ.. బీసీ గురుకులాలలో చదువుకొనుటకు చాలామంది విద్యార్థులు దరఖాస్తు పెట్టుకోవడం జరిగిందని, కానీ కొంతమంది విద్యార్థులకు మాత్రమే గురుకులాలలో సీట్లు లభించడం జరుగుతుందని, కొంతమందికి సీట్లు రాకపోవడంతో విద్యార్థులు నిరాశ గురి కావడం జరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థికి చదువు అందే విధంగా గురుకుల సీట్లను పెంచాలని, అదేవిధంగా గురుకులాలలో విద్యార్థుల యొక్క సంఖ్యను బట్టి సిబ్బందిని నియమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు పెంచి విద్యార్థులకు సరిపడా ఆహారాన్ని అందించాలని, కొన్ని గురుకులాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలో సరిగా లేవని, వాటికి మరమ్మతులు చేపట్టాలని, గురుకులాల పరిసరాల్లో శుభ్రతను పాటించి



ఆరోగ్యాలను కాపాడాలని, జిల్లాలో అన్ని గురుకులాలు అదెన్ద భవనాల్లో నడుస్తున్నాయని, సొంత భవనాలు నిర్మించాలని కోరారు. వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు వంగరి బ్రహ్మం, లింగయ్య, రింకు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం నరసింహ నియామకం

**మోత్కూర్ ప్రభాతవార్త:**

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డం నరసింహను నియమించినట్లు బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రకటించినట్లు గడ్డం నరసింహ తెలిపారు. శనివారం ఆయన మోత్కూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. తన నియామకనికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యకు కోఆర్డినేటర్ త్యాగ అరుణ్ కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 23 సంవత్సరాలుగా బీసీ సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిన తనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం ఆనందంగా ఉందని, వారి మాటను వమ్ము చేయకుండా రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో వార్డు ఎంపీటీసీ, సర్పంచులు, మున్సిపాలిటీలలో బీసీల ప్రాధాన్యతను పెంచడం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ గణన చేపట్టి బీసీలకు



న్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని, బీసీ గణన చేపట్టకుండా అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఎర్ర సత్యం, కూనూరు నరసింహ, నీల వెంకటేష్, గద్ద నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 15 ఎకరాలకు రైతు భరోసా ఇవ్వాలి

**మోత్కూర్ ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మోత్కూర్ మండల కౌన్సిల్ సమావేశం శనివారం మొగుళ్ళ శేఖర్ రెడ్డి అధ్యక్షతన కేసీఆర్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 15 ఎకరాల వరకు రైతులకు కౌలు రైతులను గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిఆమండ్ చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో సీపీఐ గ్రామ శాఖల సమావేశాలు, సీపీఐ అనుబంధ సంస్థ ప్రజాసంఘాల సమావేశాలు జరిపి పార్టీ ప్రజా సంఘాలను బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని స్థానాలకు పోటీ చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, చేనేత సంఘం రాష్ట్ర



కార్యదర్శి పాషికంటి లక్ష్మీ నరసయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ షభ్యులు కుసుమని హరిచంద్ర, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీతా పనివాళ్ల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోకి వస్తున్న కాలువను పరిశీలించిన ఎంపీడీవో

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామంలో మురికి కాలువ నుండి గ్రామానికి వస్తున్న నీరును తొలగించడానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం శనివారం ఎంపీడీవో లాజర్ మామిడాల గ్రామంలో మురికి కాలువ సమస్యను, మురికి కాలువ వివరాలు తెలుసుకున్నారు. మురికి కాలువలో నీళ్లు పంట పొలాలకు పోకుండా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.మధు, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ ప్రజలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**శాలిగౌరారం ప్రభాతవార్త:**




శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పానగల్‌లోని చారుమతి చైల్డ్ కేర్ సెంటర్‌లో నిరాదరణకు గురైన విద్యార్థులకు అన్నదానం చేశారు. నల్గొండ ఎలక్ట్రికల్ సర్కిల్ కార్యాలయంలో పీఓగా పనిచేస్తున్న యామినేని సాంబశివరావు సుజాత పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మారోజు వెంకటాచారి, కోశాధికారి వడ్లకొండ భిక్షం, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, గుండ్ల రామ్మూర్తి, జెఎల్‌వీ వెంకటేశ్వర్లు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**నాగారం 06 ప్రభాతవార్త**



రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మండల యువజన నాయకులు పాల్వాయి పరుశరాములు శనివారం పత్రిక ప్రకటనలో కోరారు. మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ రిజర్వేషన్ ప్రకారం మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి దక్కలేదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించిన మందుల సామెల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు.

## రైతు భరోసా అమలు చేయాలి

**పెన్‌పహాడ్,6జులై,ప్రభాతవార్త:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు భరోసా కింద ఖరీఫ్ సీజన్‌లో మొదటి విడత రూ.7500 అమలు చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి 8నెలల అవుతున్నా విధివిధానాల పేరిట రైతు ఖాతాలలో జమ చేయాల్సిన రైతు భరోసా డబ్బులను జాప్యం చేయడం అన్యాయమన్నారు. 10 ఎకరాల లోపు రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని అదేవిదంగా ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్‌లు, వివిద ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నవారికి రైతుభరోసా వర్తింపజేయవద్దని కోరారు. అంతేకాకుండా రుణమాఫి విషయంలో 2018కంటే ముందు అప్పు తీసుకున్న రైతులు రెన్యూవల్ చేయించుకున్నవారందరికీ రుణమాఫి వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ మొదలైనందున విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకునేందుకు వెసులుబాటుగా వెంకటనే రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## సహకార సంఘాలతోనే రైతులకు లబ్ధి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

సహకార సంఘాలతోనే రైతులకు లబ్ధి చేకూరి న్యాయం జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవ పథకాన్ని ఎగురవేసి మాట్లాడారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ హామీని రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టులో నెరవేరుస్తుందన్నారు. అడ్డగూడూరు ప్రాథమిక సహకార సంఘంలో రుణాలు తీసుకున్న 11 వందల మంది రైతులకు రైతు రుణమాఫీ కోసం రూ.4కోట్లు అవసరమని తెలిపారు. సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపును పునర్ ప్రారంభించడానికి సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పొన్నాల వెంకటేశ్వర్లు, పోగుల నర్సిరెడ్డి, బిక్షం, సురేందర్ రెడ్డి, సోమిరెడ్డి, జోష్ణమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



స్వాతంత్ర సమరయోధులు సంఘ సంస్కర్త దేశానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ వర్ధంతి సందర్భంగా శనివారం యాదగిరిగుట్ట పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో డా.శ్యాంప్రసాద్‌కు ఘననివాళి

-జ్ఞాపకార్థంగా మొక్కలు నాటిన నాయకులు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పట్టణంలో జరిగిన కార్యక్రమంలో జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంత్సవాల్లో భాగంగా శనివారం బీజేపీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో పలు చోట్ల మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిసి కమిషన్ చైర్మన్ తల్లోజు ఆచారి హాజరై దేవస్థాన ఘాట్ రోడ్డు వద్ద మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. శనివారం యాదాద్రి పుణ్యక్షేత్రం అద్భుతంగా ఉందని, స్వామివారి దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇలాగే ఈ క్షేత్రం ముందు వైభవంగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ దేవస్థానం ఘాట్ రోడ్డు వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ సెల్ సభ్యులు రచ్చ శీను, బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ,



మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్య, జనరల్ సెక్రెటరీ ఆకుల చంద్రమౌళి, కార్యదర్శి ప్రభాకర్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్, ప్రధాన కార్యదర్శి సురేష్, ఆకుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీకేఎస్ గౌరవ సలహాదారులుగా వంచ వీరారెడ్డి, అధ్యక్షులుగా పారుపల్లి సంజీవరెడ్డి ఎన్నిక

రాజాపేట ప్రభాతవార్త:



భారతీయ కిసాన్ సంఘ్ రాజాపేట మండల కమిటీ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరిగింది. భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాజాపేట మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా చేపట్టారు. మండల గౌరవ అధ్యక్షులుగా వంచ వీరారెడ్డి, అధ్యక్షులుగా పారుపల్లి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా రావుల సుధాకర్, కార్యదర్శిగా బూరుగు భాస్కర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా చింతల జయరాములు, సభ్యులుగా ప్రభాకర్, గౌరవ సలహాదారులుగా వంచ వీరారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. ఎన్నిక కాబడిన సభ్యులందరికీ భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## రాజాపేట మండల స్పెషల్ ఆఫీసర్‌గా సునంద

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారిని సునంద నియమితులయ్యారు. ఎంపీపీ, జెడ్పిటీసీ, ఎంపీటీసీల పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టగా రాజాపేట మండలానికి సునంద నియమితులయ్యారు.

## ఘనంగా పడాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆలేరు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను తుర్కపల్లి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్ యాదవ్, మేకల శ్రీనివాస్, దొంకెల రాజు, నరేందర్ నాయక్, బిన్నారం కనకయ్య, కందుకూరి వేణు, చిలుకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ రీజనల్ చైర్ పర్సన్‌గా పుల్లూరు ఉపేందర్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రానికి చెందిన దాత, సేవలో ముందుండే పుల్లూరు ఉపేందర్‌ను లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320డి జిల్లాకు రీజినల్ చైర్పర్సన్‌గా నియమించారు. జిల్లా గవర్నర్ నగేష్ పంపాటి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. తనకిచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, నియమించినందుకు కృతజ్ఞతలు చెప్పారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి ఘనంగా నివాళి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



మాజీ భారత ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, దళిత సంఘాల నాయకులు నాగారం అంజయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, గ్యాస్ చిన్న, నల్ల కృష్ణ, బందారు రవివర్ధన్, సిర్పంగా శివలింగం, జనగాం పాండు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సాయం

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని నాతాళ్ళగూడెంకు చెందిన మస్కు ముత్యాలు ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో వారు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటుండగా మాందాపురంకు చెందిన ప్రవాస భారతీయులు సోలిపురం శ్రీకాంత్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్దగిరి సైదులు, మస్కు నర్సింహా, ఉద్దగిరి శంకరయ్య, సంజీవ, పొట్టల కాశయ్య, కొమిరి ముత్యాలు, మస్కు బుచ్చయ్య, ఉద్దగిరి పెద్ద బాలయ్య, బందారి నర్సింహా, మస్కు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ పట్టణ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు దాసరి స్వామి, బీజేవై అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేష్, జిల్లా ఇంచార్జ్ మాస శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, పట్టణ కార్యదర్శి కలకొండ రాము, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

తుంగతుర్తి, జూలై 6 ప్రభాతవార్త:



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందాడని పలువురు నేతలు కొనియాడారు. శనివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మహనీయునికి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కలకత్తా విశ్వవిద్యాలయం కులపతిగా పనిచేసిన అశుతోష్ ముఖర్జీ కుమారుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ కలకత్తాలోనే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెస్ వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వీడిన మిస్టరీ

**-యాదాద్రి కొండపై గుట్కా, లిక్కర్ బాటిల్ పెట్టిన వ్యక్తి అదుపులోకి**
**-ఛేధించిన దేవస్థాన ఎస్పీఎఫ్ సిబ్బంది**
**-మరలా పునరావృతంకాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటాం**
**-దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు**





యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయ పరిధిలోని బాత్రూంలో నిషేధిత గుట్కాలు లిక్కర్ బాటిల్ కనిపించిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు, ఎస్పీఎఫ్ సిబ్బంది ఈ ఘటనపై విచారణ జరపగా కొండపైన గుజ్జ శ్రీనివాస్ దుకాణంలో పనిచేసే ఆకుల గణేష్ సైదాపూర్ నివాసి ఈ మద్యం బాటిల్ నిషేధిత గుట్కాలు తాగి బాత్రూంలో వదిలిపెట్టినట్టుగా విచారణలో తేలడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు... ఈ సంఘటనపై ఆలయ కార్యనిర్వాహణాధికారి భాస్కరరావు మీడియాతో మాట్లాడుతూ.. కొండపైన దుకాణంలో పనిచేసే వ్యక్తి గుట్కాలు, లిక్కర్ తాగి బాత్రూంలో వదిలినట్టుగా ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది విచారణలో తేలడంతో ఆకుల గణేష్ అనే వ్యక్తి తానే గుట్కాలు, లిక్కర్ బాటిల్లు తాగి బాత్రూంలో వదిలాను అని మీడియా ముందు ఒప్పుకోవడంతో ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది అతని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీసులకు అప్పగిస్తూ అతనిపై నిషేధిత గుట్కాలు, లిక్కర్ కొండపైన తాగినందుకు గాను ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగేలా ప్రవర్తించినందుకుగాను వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేయవలసిందిగా ఆలయ ఈవో భాస్కరరావు స్థానిక పోలీసులను కోరారు... ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. నేటి నుంచి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆలయ ముఖ మండపంలో స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి తీర్థము అందించే ప్రదేశంలో స్వామివారి శతగోపురం భక్తులకు పెట్టే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిపారు... స్వామివారి దర్శనానికి వచ్చే దివ్యాంగుల కోసం కొండపైన పిఆర్ఓ ఆఫీసులో ఒక గది ఏర్పాటు చేసి స్వామివారి దర్శనానికి వచ్చిన దివ్యాంగులను గదిలో కూర్చునే విధంగా కుర్చీలు ఏర్పాటు చేసి వచ్చిన వారిని ఆలయ సిబ్బంది దగ్గరుండి ఆలయ ఎగ్జిట్ నుండి ఆలయంలోనికి తీసుకువెళ్లి స్వామివారి దర్శనం చేపించి తీసుకువచ్చే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిపారు... శ్రావణమాసం మొదటి వారంలో నూతన అన్న ప్రసాద భవనం ప్రారంభించబోతున్నట్టుగా తెలిపారు. భవనం ప్రారంభించిన తర్వాత ప్రతిరోజు సుమారు 2000 మంది భక్తులకు అన్నదానం చేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిపారు... వచ్చే స్వాతి నక్షత్రం స్వామివారి గిరి ప్రదక్షిణలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనవలసిందిగా కోరారు. గిరి ప్రదక్షిణ చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్ని ఏర్పాట్లు చేస్తున్నట్టుగా ఆలయ ఈవో తెలిపారు. సుమారు 50 సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్టుగా తెలిపారు. గిరి ప్రదర్శన మార్గంలో యాద ఋషి మండపము, ప్రహ్లాద మండపాలు భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్నట్టుగా ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు.

# అంగన్వాడీ టీచర్స్, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

**-కలెక్టరేట్ ముందు ధర్నా, వినతిపత్రం**



భువనగిరి రూరల్,ప్రభాతవార్త: అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సమ్మె సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీని అమలు చేయాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ శనివారం సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు గత ప్రభుత్వ హాయంలో 24 రోజులు సమ్మె చేయగా అప్పటి ప్రభుత్వం, అధికారులు చర్చలు జరిపి ఐదు లక్షల టీచర్స్ కి, రెండు లక్షలు అంగన్వాడీ ఆయాలకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడీ టీచర్లకు, ఆయాకు రూ.లక్ష ఇస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు రాలేదని తెలిపారు. 65 సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రానికి సేవ చేసిన ఉద్యోగులకు కనీస గౌరవ మర్యాదలతో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్, జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉపేంద్ర, మురలమ్మ, పుష్పమ్మ, నిర్మల ప్రకాష్, సరస్వతి, పూల బాయ్, అంజమ్మ, రోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించాలి



ప్రభాతవార్త, సూర్యాపేట: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నందు మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీటి సరఫరా ఉండాలని ఇంటెక్ వెల్ సామర్థ్యం, నీటి సరఫరా గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలాల వారిగా పైపులైన్లు వాటి సామర్థ్యం రిపేర్లకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. కృష్ణ నది నుండి కృష్ణాపూర్, మట్టపల్లి, బుగ్గమాదారం, ఇంటెక్ వెల్స్ పాలేరు నుండి అన్నారుగూడెం, నాయకుని గూడెం ఇంటెక్ వెల్స్ వాటి మెయింటినెన్స్ గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఎస్సీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాబోయే 25 రోజుల వరకు త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం ఇంట్రా వర్క్సులతో బిల్స్, పేమెంట్ విషయం ఎస్సీ వెంకటేశ్వర్లు కలెక్టర్ వలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్సీ వెంకటేశ్వర్లు, ఇంట్రా ఈఈ శ్రీనివాస్, గ్రిడ్ అరుణాకర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి




తుర్కపల్లి ప్రభాతవార్త: అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండాగే అధికారులను ఆదేశించారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయము మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకం లబ్ధిదారుల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందించిన దరఖాస్తుల్లో ఉన్న లోపాలను సరిదిద్ది ఆన్లైన్ నమోదు చేయాలని, అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ధరణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో యూస్సీ లక్ష్మీబాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీకు అండగా ఉంటా..స్వచ్ఛ మిర్యాలగూడకు సహకరించండి

**- మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ, జూలై 6 (ప్రభాతవార్త):



మిర్యాలగూడ పట్టణాన్ని చెత్త రహిత, పారిశుద్ధ్య, స్వచ్ఛ మర్యాలగూడ పట్టణంగా తీర్చిదిద్దేందుకు పారిశుద్ధ్య కార్మికులు సహకరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం ఉదయం ఐదుగంటలకు మిర్యాలగూడపట్టణంలోని పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో సమావేశమైన ఆయన దినదిన అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణాన్ని స్వచ్ఛమైన,పారిశుద్ధ్య, చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రధాన భూమిక పోషించే పారిశుద్ధ్య కార్మికులు అందుకు సహకరించాలని, ప్రజలు రోగాలబారిన పడకుండా కాపాడాలని వారికి ఏమైన సమస్యలుంటే తాను పరిష్కరిస్తానన్నారు. పట్టణంలోని అధిక జన సామర్థ్యం గల ప్రధాన సెంటర్‌లైనబస్టాండ్, రైతుబజార్, మున్సిపల్ కాంప్లెక్స్, రాజీవ్‌చౌక్, డాక్టర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో వ్యర్థాలు, చెత్త లేకుండా చూడాలన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వచ్చే అగస్టు 15నాటికి పట్టణంలో చెత్త లేకుండా చూడాలని, అందుకు ప్రతి కార్మికుడు వ్యక్తిగతంగాబాధ్యత తీసుకొని ప్రజలను చైతన్యపర్చాలన్నారు. ప్రస్తుత వర్షాకాలవు సీజన్‌లో వీధుల్లో మురికికాల్వల్లో చెత్త వ్యర్థాలు పేరకపోవడంతో దోమలువృద్దిచెందే అవకాశం ఉందని దీంతో ప్రజలకు అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వాటిని నుండి ప్రజలను కాపాడేందుకు పారిశుద్ధ్య కార్మికులుస్వచ్ఛందంగా సహకరించాలన్నారు.

# భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట: ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ స్కీమ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నీటి పారుదల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నీటి పారుదల శాఖ అధికారులతో నీటి నిల్వలు, లభ్యత, భూసేకరణ పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 68 ఎకరాలలో వెల్లటూరు, చింతలపాలెం మండలంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ స్కీం భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా హుజూర్నగర్ ఎన్ఎస్పీ క్యాంపులు సంబంధించి హద్దులు నిర్ణయంపై కోర్టు ఆదేశాల ప్రకారం స్థానిక ఆర్డిఓ, ఈఈ అలాగే తహసిల్దార్ వివరాలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల ఛీఫ్ ఇంజనీర్ ఓవి రమేష్ బాబు, ఎస్సీ స్వర్గం నర్సింహారావు, ఈఈలు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.